# కరీంనగర్ వార్త

సోమవారం 2, జనవరి 2023 | 16 పేజీలు




## నేడు కొండగట్టులో ఉత్తరద్వార దర్శనానికి

# సిద్ధం

మూడు కోట్ల దేవతలతో భక్తులకు దర్శనమివ్వనున్న శ్రీ మహావిష్ణువు

ముక్కోటి ఏకాదశి పేరున పురాణాల్లో ఎన్నో కథలు



2లో...

**మల్యాల, ప్రభాతవార్త :** ధనుర్మాసంలో వచ్చే ముక్కోటి ఏకాదశి నిర్వహణకు వైష్ణవ ఆలయాల్లో ఏర్పాట్లు సిద్ధం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వైష్ణవ ఆలయాల్లో ఏకాదశి వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. ఉత్తర ద్వారదర్శనం వేకువజాము నుండే జరగనుంది. భక్తులు వేకువజామున భగవంతుడి దర్శనం నిమిత్తం ఉత్తర ద్వారం వద్దవేచి ఉంటారు. తలంటుస్నానాలను ఆచరించి మహా విష్ణువును దర్శనం చేసుకునేందుకు బారులు తీరుతారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహిస్తారు. భక్తులు ఉపవాస దీక్షలను ఆచరిస్తారు. సూర్య భగవానుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే వైకుంఠ లేదా ముక్కోటి ఏకాదశి అని పిలుస్తారు. సూర్యుడు ధనస్సులో ప్రవేశించిన అనంతరం మకర సంక్రమణం వరకు జరిగే మార్గం మధ్య ముక్కోటి ఏకాదశి వస్తుంది. వైకుంఠ వాకిళ్లు తెరుచుకుని ఉంటాయి.

## రాజ్‌భవన్‌లో సిరిసిల్ల పట్టు చీరల ప్రదర్శన



16వ పేజీలో...

## బొగ్గు ఉత్పత్తిలో..

# సింగరేణిలోనే నెంబర్ వన్‌గా ఆర్జీ I

2లో...



- ఏప్రిల్ నుంచి డిసెంబర్ ముగింపు వరకు 115శాతం ఉత్పత్తి
- వార్షిక లక్ష్యాన్ని అధిగమించే దిశగా ఆర్జీ I ఏరియా
- డిసెంబర్ మాసంలో 119శాతం జరిగిన ఉత్పత్తి
- ఇదే స్ఫూర్తిని కొనసాగించండి: జీఎం కల్వల నారాయణ

**గోదావరిఖని, ప్రభాతవార్త:** 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు జరిగిన బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి సంస్థలోనే ఆర్జీ 1 ఏరియా నెంబర్ వన్‌గా నిలుస్తోంది. ఆర్జీ 1 ఏరియాకు ఈ ఆర్థిక సంవత్సరం 39,20,000 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్ధేశించగా, డిసెంబర్ ముగింపు వరకు 32,42,988 టన్నుల బొగ్గు ఉత్పత్తి తీసి 82.7శాతాన్ని సాధించింది.

## ప్లాస్టిక్ కవర్ల

- విచ్చలవిడిగా పాలిథిన్ కవర్ల వినియోగం
- బహిరంగంగా విక్రయాలు
- పట్టించుకోని అధికారులు?
- రామగిరిలో పెరుకుపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు

# నిషేధమెక్కడ?



2లో..

**రామగిరి, జనవరి01, ప్రభాతవార్త:** ఎంతకాలం గడిచిపోయినా భూమిలో కలిసిపోని ప్లాస్టిక్ కవర్ల నిషేధ లక్ష్యం నీరుగారిపోతుంది. పెద్దపల్లి జిల్లా కేంద్రంకు కూత వేటు దూరంలో ఉన్న రామగిరి మండలంలో పాలిథిన్ కవర్ల వినియోగం పెద్ద మొత్తంలో జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు వస్తున్నాయి. గతంలోనే రాష్ట్ర ప్రభుత్వం ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని ప్రకటించినా బహిరంగంగా విక్రయాలు సాగుతున్నాయనేందుకు రామగిరి మండలంలోని సెంటినరీకాలనీలో షాపింగ్ మాల్స్‌లో, స్థానికంగా ఉన్న చెత్త కుప్పల వద్ద పేరుకు పోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలే సాక్ష్యంగా చెప్పవచ్చు. ఎక్కడి నుంచి ఎక్కడికైనా తేలికంగా తీసుకెళ్లేందుకు వీలుగా ఉండడంతో ప్రజలు పాలిఇథిన్ కవర్లకు వాడుతున్నారు.

# బొగ్గు ఉత్పత్తిలో... సింగరేణిలోనే నెంబర్ వన్‌గా ఆర్జీ I



**మొదటి పేజీ తరువాయి...**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగింపునకు మరో మూడు నెలలు గడువు ఉండగా, ఆర్జీ 1 నుంచి మరో 6,77,013 టన్నుల బొగ్గు ఉత్పత్తి తీయాల్సి ఉంది. డిసెంబర్ మాసంలో జరిగిన ఉత్పత్తి స్ఫూర్తితో కొనసాగితే ఈ ఆర్థిక సంవత్సరం లక్ష్యాలను ఆర్జీ 1 ఏరియా సులువుగా అధిగమించడమే కాకుండా.. ఓవరాల్‌గా ఈ ఆర్థిక సంవత్సరంలో సింగరేణిలోనే నెంబర్ వన్‌గా ఆర్జీ 1 నిలుస్తుంది. డిసెంబర్ నెలలో సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో 3,74,700 టన్నులకు గాను 4,46,146 టన్నులతో 119 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జనరల్ మెనేజర్ కల్వల నారాయణ వెల్లడించారు. సింగరేణి ఆర్జీ 1 జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఆదివారం డిసెంబర్ మాసపు బొగ్గు ఉత్పత్తి వివరాలను విలేకరులకు జీఎం కల్వల నారాయణ వెల్లడించారు. జిడికె 1, 3 నుంచి 16,303 టన్నులు, జిడికె 2, 2ఎ నుంచి 21,140 టన్నులు, జిడికె 11 నుంచి 77,971 టన్నులు, ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్ట్ జిడికె 5 నుంచి 3,30,750 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసినట్లు జీఎం తెలిపారు. ఆర్థిక సంవత్సరం ప్రారంభం ఏప్రిల్ మొదటి నుంచి డిసెంబర్ ముగింపు వరకు 28,23,600 టన్నులకు గాను 32,42,987 టన్నులతో 115శాతం బొగ్గు ఉత్పత్తి చేసి ఇప్పటి వరకు అయితే ఆర్జీ 1 ఏరియా సింగరేణిలోనే నెంబర్ వన్‌గా నిలుస్తోందని జీఎం తెలిపారు. రెండవ స్థానంలో 108శాతంతో మణుగూరు, 101శాతంతో ఆర్జీ 2 ఏరియా మూడవ స్థానంలో ఉన్నట్లు జీఎం చెప్పారు. బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనలో నెంబర్ వన్‌గా ఆర్జీ 1ను నిలుపుతున్న కార్మికులను, ఉద్యోగులను ఈ సందర్భంగా జీఎం కల్వల నారాయణ ప్రతే ్యకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని, సమష్టిగా బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించేందుకు ఆయన కార్మికుల, ఉద్యోగులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో అధికారులు బి.సైదులు, చిలుక శ్రీనివాస్, చంద్రశేఖర్, రామక్రిష్ణ, నవీన్, లక్ష్మినారాయణ, మదన్ మోహన్, బాలసుబ్రహ్మాణ్యం, ఆంజనేయప్రసాద్, ఆంజనేయులు, బంగారు సారంగపాణి, రాంమ్మూర్తి, రాజం తదితరులున్నారు.

# ప్లాస్టిక్ కవర్ల నిషేధమెక్కడ?

**మొదటి పేజీ తరువాయి...**

అయితే 75మైక్రాన్‌లకు మించి తయారైన కవర్లను పేపర్, బట్ట సంచులను వాడాలని కేంద్రం ప్రకటింస్తోంది. పాలిథిన్ కవర్ల వినియోగంతో భవిష్యత్తు తరాలకు పెనుప్రమాదం పోంచి ఉందని, క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులు వస్తాయని విద్యావంతులు, పర్యవరణ నిపుణులు ఎప్పటికప్పుడు సూచిస్తున్న ప్లాస్టిక్ వినియోగం తగ్గడంలేదు. ప్రతి చిన్నపని ప్లాస్టిక్ వినియోగంతో ముడిపడింది. ఫలితంగా చాలా చోట్ల మూగజీవాలు సైతం ప్లాస్టిక్ కవర్లను తిని మృత్యవాత పడుతున్నాయనే ఆవేదన పలువురి నుంచి వ్యక్తమవుతుంది. పర్యావరణానికి పెనుప్రమాదంగా తయారైన పాలిథిన్ కవర్లు నిషేధం అమలులో ఉన్నా మండలంలో ప్లాస్టిక్ వినియోగం మాత్రం జోరుగా సాగుతోంది. అధికారులు మచ్చుకు తూతూ మంత్రంగా అప్పుడప్పుడూ కథనాలు, ఫీర్యాధులు విచ్చినప్పుడూ తూతూ మంత్రంగా దాడులు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

**విచ్చలవిడిగా పాలిథిన్ కవర్ల వినియోగం జరిమానాలేక్కడా..?**

మండలంలోని వివిధ దుకాణాల్లో, సెంటీనరీకాలనీ సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా పరిధిలో రేట్ ఆధీనంలో నిర్వహించే వివిధ షాఫింగ్ మాల్స్‌ల్లో విచ్చలవిడిగా పాలిథిన్ కవర్ల వినియోగం జరుగుతుంది. నిషేధిత ప్లాస్టిక్ కవర్లు అమ్మితే జరిమానాలు విధిస్తామని ప్రభుత్వం హెచ్చరికలను, అదే విధంగా గతంలోనే సింగరేణి యాజమాన్యం పరిధిలోని షాపింగ్‌మాల్స్‌లో రేట్ పద్ధతిలో కొనసాగుతున్న వ్యాపారులకు కూడా ప్లాస్టిక్ కవర్లు అమ్మితే జరిమానాలు విధిస్తామని జారీ చేశారు. అయితే వాటిని కొందరు దుకాణదారులు పట్టించుకోవడం లేదు. ఒక్క రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీలోనే వివిధ షాపింగ్‌మాల్స్‌లో నిత్యం టన్నుల కొద్ది ప్లాస్టిక్ తరలిస్తూ వాడుతున్నారని ఆరోపణలు వెలువడుతున్నాయి. ఇప్పటికీ దుకాణాల్లో ప్లాస్టిక్ గాస్లులు, కప్పులు, సంచులు, వాటర్ ప్యాకేట్లు వినియోగిస్తున్నారు. అయిన కానీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని, తనిఖీల్లు చేసి నియంత్రించిన దాకాలు లేవని, అమ్మిన వారిని గుర్తించి జరిమానాలు విధించిన సందర్భాలు లేవని పలువురు స్థానికులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**బహిరంగంగా విక్రయాలు పట్టించుకోని అధికారులు**

రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీలో ప్రధాన రోడ్డు వేంట ఉన్న కొందరు వ్యాపారులు ప్లాస్టిక్ విక్రయాలను జోరుగా నిర్వహిస్తున్నారు. టన్నుల కొద్దీ ప్లాస్టిక్ వస్తువులను నిత్యం తరలిస్తూ సొమ్మును చేసుకోవడమే కాదు. రాబోయ్యే భావితరాల భవిష్యత్తును గంగలో కలుపుతున్నారని ఆందోళనలు వ్యక్తమైతున్నాయి. ఫలితంగా వ్యర్థాలతో పంట కాల్వలు సైతం కలుషితమైపోతున్నాయి. సెంటీనరీకాలనీలో, వివిధ పరిసరాల్లో గల చెత్త కుండిల వద్ద ఈ ప్లాస్టిక్ వ్యర్థాలు కుప్పలు కుప్పలుగా ఉంటున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలతో రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీలో కొన్ని ప్రదేశాలు డంపింగ్ యార్డును తలపిస్తోంది. అధికారులు ప్లాస్టిక్ పాలిథిన్ కవర్ల వాడకంను నిషేధించే విధంగా చర్యలు తీసుకోకపోతే పర్యవరణంకు హానికి పెనుసవాల్‌గా మారుతుందని పలువురు విద్యావంతులు, పర్యవరణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అమలేక్కడా.?**

మానవుడు చేసే ప్రతి చిన్నపని ప్లాస్టిక్ వినియోగంతో ముడిపడింది. అయితే ఈ చిక్కుముడిని కాస్తా విప్పాలంటే సమయం పడుతోంది. అప్పటి వరకు ప్రత్యామ్నాయాలు లేకపోవడంతో పలువురు తయారీదారులు ఆందోళన చేసిన తర్వాత కూడా సింగిల్ యూజ్ ప్లాస్టిక్(ఎస్‌యూపీ) 2022జూలై 1నుంచి అమల్లోకి వచ్చిందని సమాచారం. అయితే ఈ సింగిల్ నిషేధాన్ని ఉల్లంఘిస్తే పర్యావరణ పరిరక్షణ చట్టం ద్వారా జరిమానా విధించాలని కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ తెలిపింది. అదే రాష్ట్ర అటవీశాఖ మంత్రి ఇంద్రకరుణకర్ రెడ్డి కూడా రాష్ట్ర కాలుష్య మండలి (టీపీసీబీ) నిర్ణయంతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ జూలై 1నుంచి అమలులో ఉటుందని, ఒకసారి వినియోగించి పడేసే ప్లాస్టిక్ ఉత్పత్తిపై నిషేధం అమలుకు చర్యలు తీసుకుంటుందని ఆయన చేప్పారు అయినప్పటికీ సింగిల్ యూజ్ వస్తువులు వినియోంగించిన సంబంధిత అధికారులు నిర్లక్ష్యంతో చర్యలు శూన్యం. దీంతో సింగిల్ యూజ్ నింబంధనలు కాస్తా అమలు కావడం లేదు దీంతో వచ్చే బావితరాల భవిష్యత్తు ముళ్లబాటే అని తెలుస్తోంది.

**ఐక్యరాజ్యసమితి లక్ష్యం నీరుకారుతోంది.?**

ఐక్యరాజ్యసమితి 4వ ఎన్విరాన్‌మెంట్ 2019లో తీసుకున్న నిర్ణయం ప్లాస్టిక్ నిషేధం దీనిపై ప్రయోగాత్మకంగా భారతదేశంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులు కాలుష్యాన్ని తీవ్రంగా కలుషితం చేస్తాయని. దీనిని నివారించడంకు నిర్ధిష్టమైన చర్యలో భాగంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధించడం ద్వారా చెత్తాచెదారం నిర్వహణ లేని ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల కాలుష్యం ఏర్పాడుతోంది దీన్నీ అమలు చేయ్యడంకు ఐక్యరాజ్యసమితి 4వ ఎన్విరాన్‌మెంట్ 2019లో తీసుకున్న నిర్ణయం నీరుకారుతోంది.

**పత్తాలేని ప్రత్యేక టాస్క్‌ఫోర్స్.?**

2022 జూలై 1నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులు (ఎస్‌యుపి) నిషేధంను అమలు చేయడానికి అన్ని రాష్ట్రాల్లో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌లను ఏర్పాటు చేసనట్లు కేంద్ర పర్యవరణ శాఖ 2022జూన్ 30న తెలిపిందని తెలుస్తోంది. అదే విధంగా దేశ వ్యాప్తంగా నిషేధించబడిన ప్లాస్టిక్ వస్తువులను అక్రమంగా తయారు చేయడం, దిగుమతి చేయడం చేస్తే, ఉపయోగించడం వాటిపై ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ తనిఖీ చేస్తూ నివారించడంకు పని చేయాలని ప్రణాళికబద్ధంగా ఏర్పాటు చేశారని తెలిసింది. కానీ ఆ ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ పనీతీరు పత్తాలేకపోయిందని దీంతో కేంద్ర పర్యవరణ శాఖ నిర్ణయం ప్రకటనల వరకే ఆగిపోయిందని వీశ్వసనీయంగా తెలిసిన సమాచారం.

**నిరాకరించు, నివారించు, నిషేధించు మూడింటిని వాడితేనే భవిష్యత్తు....**

**ఓయూ సూపర్డెంట్ వేముగంటి రఘురామ్ రావు**

అందుబాటులో ఉన్నప్రతి వనరును ఉపయోగిస్తాడు మానవుడు. అందుకు ఏ మాత్రం తీసిపోలేదు ప్లాస్టిక్ వస్తువు. ఇది అతి చౌకగా, తీలికగా ఉండటం రవాణాకు యోగ్యకరంగా ఉండటం వల్ల ప్లాస్టిక్ వల్ల రాబోయ్యే రోజుల్లో జరిగే పర్యావరణ ప్రమాదాలను మానవుడు లెక్క చేయకుండా వాడటం జరుగుతుంది. తద్వారా పంచ భూతాలు విషతుల్యం అవుతున్నాయి. ప్లాస్టిక్ వాడకం వల్ల మనుషలకు క్యాన్సర్లకు కారణం అవుతున్నాయి. ఇలానే ప్లాస్టిక్ వాడుకుంటూ పోతే రాబోయ్యే రోజుల్లో మనిషి మనుగడే ప్రశ్నర్థాకం అయ్యిందన్నారు. మనలో మార్పు వచ్చి ప్లాస్టిక్ వాడుడం మానేద్దం అనుకుంటే తప్ప ఎన్ని చట్టాలు చేసిన వ్యర్థమే, నిరాకరించు, నివారించు, నిషేధించు అనేపై మూడింటిని పాటిస్తేనే ప్లాస్టిక్ ప్రమాదాల్ని తరిమి కొట్టొచ్చని, ప్రతి ఒక్కరూ ఈదిశగా ముందుకెళ్తేనే రాబోయ్యే రోజుల్లో మన భవిష్యత్తుకు(మనుగడకు) చోటుంటుందన్నారు. ఈప్లాస్టిక్ కవర్ల వాడకం రాబోయ్యే భావితరాల భవిష్యత్తుకు పెను ప్రమాదం. దీనిపై ప్రజల్లో ప్రతి నిత్యం అవగాహనలు కల్పించాల్సి బాధ్యత ప్రతి పౌరుడిపై ఉంది. అదే విధంగా ప్లాస్టిక్ నియంత్రణపై ఇప్పటికే తాను హైదరాబాద్ మహానగరంలో అనేక కార్యక్రమాలను చేప్పట్టడం జరుగుతుందన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ సూపర్డెంట్ (ఓయూ హైదరాబాద్) వేముగంటి రఘుమారావు అభిప్రాయం వ్యక్తం చేశారు.



### నేడు కొండగట్టులో

# ఉత్తర ద్వార దర్శనానికి సిద్ధం

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో వైకుంఠ ఉత్తర ద్వారా దర్శనం కల్పిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలతో పాటు ఉదయం 5.30 నుండి ఉత్తర ద్వారా దర్శనానికి భక్తులకు తగిన ఏర్పాట్లును చేసినట్లు ఆయన తెలిపారు. గీతోపదేశం జరిగిన రోజు కనుక భగవద్గీత పుస్తక దానం చేస్తారు. ముక్కోటి ఏకాదశి జరుపుకోవడానికి పురాణాల్లో ఎన్నో కథలు ఉన్నాయి. విష్ణు పురాణం ప్రకారం ఇద్దరు రాక్షసులు తనకు వ్యతిరేకంగా ఉన్న మహా విష్ణువు వారి కోసం తన వైకుంఠ ద్వారాలను తెరిచాడని, తమ కథ విని వైకుంఠ ద్వారం గుండా వస్తున్న విష్ణు స్వరూపాన్ని చూసిన వారికి వైకుంఠ ప్రవేశం కల్పించాలని కోరారు. ఈ నేపథ్యంలో వైకుంఠ ద్వారాన్ని తలపించేలా వైష్ణవ ఆలయాల్లో ద్వారాలను ఏర్పాటు చేస్తారు. మామూలు రోజుల్లో దేవాలయాల ఉత్తర ద్వారాలు మూసి ఉంచుతారు. ముక్కోటి ఏకాదశి రోజు మాత్రం ఉత్తర ద్వారం గుండా దర్శనం చేసుకుంటారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంత ప్రాధాన్యత కలిగిన వైష్ణవ ఆలయాల్లో సైతం ఉత్తర ద్వారాలను తెరచి భక్తులు భగవంతున్ని దర్శించుకునేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేస్తారు. పద్మ పురాణంలో ముర అనే రాక్షసుడిని సంహరించిన రోజు వైకుంఠ ఏకాదశి జరుపుకుంటారని పేర్కొన్నారు. ముర అనే రాక్షసుడి దురాఘుతాలను భరింలేక మహా విష్ణువును దేవతలు వేడుకొనగా సదరు రాక్షసుడిని సంహరిస్తారు. పద్మ పురాణంలో ఈ విషయాన్ని ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఏకాదశి రోజు ఉప వాస దీక్షలను ఆచరించి ఏకాదశి వ్రత నియమాలను ఆచరిస్తారు. అన్నదా నాలు కూడా చేస్తారు. మహా విష్ణువుకు ప్రీతికరమైన రోజు కావడంతో స్వామిని దర్శించుకుంటే సర్వ శుభాలు కలుగుతాయి. నిష్టతో పూజలు చేస్తే కార్యసిద్ధి కలుగుతుంది. ఆలయాల్లోని విష్ణుమూర్తి పటాలకు పసుపు, కుంకుమ, సుగంధ ద్రవ్యాలతో అలంకరిస్తారు. విష్ణుమూర్తికి పండ్లను నైవే ద్యంగా సమర్పిస్తారు. మద్యాహ్నం 12 గంటలలోపు పూజా కార్యక్రమాలు పూర్తిగావిస్తారు. విష్ణు పూజ, గీతాపారాయణం, గోవింద నామస్మరణం, పురాణ శ్రవణం కార్యక్రమాలు చేపడితే మోక్ష ప్రాప్తి కలుగుతుంది. ఓం నమో నారాయణ అనే మంత్రాన్ని 108 సార్లు జపిస్తే అనుకున్న పనులు పూర్తి అవుతాయి. దక్షిణాయన ప్రారంభం ఆషాడ శుద్ధ ఏకాదశి రోజు పాలకడలిలో యోగ నిద్రకు ఉపక్రమించిన నారాయణుడు కార్తీక శుద్ధ ఏకాదశి రోజు మేల్కొంటారు. మేల్కొన్న స్వామిని దర్శించుకునేందుకు పుష్య మాస శుక్ల పక్ష ఏకాదశి రోజు ముక్కోటి దేవతలు వైకుంఠానికి చేరుకుంటారు. దక్షిణాయనంలో చనిపోయిన పుణ్యాత్ములకు ఈ రోజున స్వర్గంలోకి ప్రవేశించే అవకాశం కలుగుతుంది. అందుకే దీనిని స్వర్గదార ఏకాదశి అని కూడా అంటారు. ముకో ్కటి ఏకాదశి సందర్భంగా ముందు రోజే ఇళ్లను శుభ్రంగా కడిగి పర్వదినం రోజున వేకువజామున ఇళ్ల ముందు ముగ్గులను ఆకర్షణీయంగా అలంకరించి ఆలయాలను సందర్శించి ఉత్తర ద్వార దర్శనం చేసుకుని భగవంతుని కృపకు పాత్రులవుతారు.

### కమీషనర్ కార్యాలయంలో

# నూతన సంవత్సర వేడుకలు

## వరంగల్ పోలీస్ కమీషనర్ ఏ.వి.రంగనాథ్

**వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త:**

సామాన్య ప్రజలు పోలీస్ స్టేషన్ వెళ్లితే వారి వారికి సత్వరమే న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించాలని వరంగల్ పోలీస్ కమీషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను వరంగల్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమములో వరంగల్ పోలీస్ కమీషనర్ డిసిపిలు, అదనపు డిసిపిలు, ఎసిపిలు, ఇతర పోలీస్ అధికారులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ మనం చేసే పనులను ప్రజలు గమనిస్తునే వుంటారని పోలీసులు నిర్వర్తించే విధులపై పోలీస్ శాఖకు ప్రభుత్వానికి కీర్తి ప్రతిష్టలు అధారపడి వుంటాయని అన్నారు. ఈ ఏడాది మనందరికి చాలా కీలకమని రాబోవు రోజుల్లో సాధారణ ఎన్నికలు రానున్నాయని వీటిని విజయవంతం చేయాల్సిన బాధ్యల మనందరి పై వుందని అన్నారు. రానున్న రోజుల్లో వరంగల్ నగరాన్ని తరువాత స్థాయికి తీసుకు పోయేందుకు మన వంతు సహకారం, అందించడంతో పాటు ద్వితీయ శ్రేణి హబ్‌లుమన నగరానికి వచ్చేందుకు కావాల్సిన వాతవరణాన్ని కల్పించాల్సిన భాధ్యత మన పై ఉందని అన్నారు. నగరానికి చెందిన యువతకు ఉపాధి మార్గాలు మెరుగవుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమములో డిసిపిలు అశోక్ కుమార్, వెంకటలక్ష్మి సీతారాం, అదనపు డిసిపిలు వైభవ్ గైక్వాడ్, పుష్పారెడ్డి, సంజీవ్, సురేష్ తో పాటు ఏసిపిలు, ఇన్సెపెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి జోలికొస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

**- సిఎం కెసిఆర్‌ను రాజకీయంగా ఎదుర్కొనలేకనే తెలంగాణపై కుట్రలు**

**- రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

కేంద్ర ప్రభుత్వం సింగరేణి జోలికొస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, సంస్థ ప్రైవేటీకరణ చర్యలకు పాల్పడితే ప్రత్యేక తెలంగాణ కోసం చేపట్టిన సకల జనుల సమ్మె తరహాలో కార్మిక వర్గంతో కలిసి ఎంతటి పోరాటాలు చేసేందుకైనా తాను సిద్ధమని రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ హెచ్చరించారు. సింగరేణికి సంబంధించిన బొగ్గు బ్లాక్‌ల వేలాన్ని నిరసిస్తూ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేపట్టిన బాయి బాట కార్యక్రమం ఆదివారం ఆర్జీ 2 పరిధిలోని ఓసిపి 3 కృషి భవన్ వద్ద జరిగింది. ఈ సందర్భంగా ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలను ఎమ్మెల్యే



కార్మికులకు చెప్పి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూగర్భంలోకి దిగి ప్రకృతి విరుద్ధ పని స్థలాల్లో పని చేస్తూ దేశానికి వెలుగులు అందిస్తున్న సింగరేణి కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణతో తీరని అన్యాయం చేస్తుందని అన్నారు. ఇప్పటికే కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిన కేంద్రం ఇప్పుడు తెలంగాణకు కొంగు బంగారమైన సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ చేసేందుకు చర్యలకు పూనుకుంటుందని అన్నారు. దేశ రాజకీయాల్లో సిఎం కెసిఆర్ రాణిస్తారోనని భయంతోనే రాజకీయంగా ఎదుర్కొనలేకనే ఇలాంటి కుట్రలు పన్నుతున్నారని అన్నారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో ఒకవైపు తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకు పోతుందని, అది జీర్ణంచుకోలేక, రాజకీ యంగా ఎదుర్కొ నలేక తెలంగాణ అభివృద్ధిలో కీలక భూమిక పోషి స్తున్న సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ చేయడం ద్వారా రాష్ట్రాన్ని దెబ్బకొట్టే ప్రయత్నం కేంద్రం చేస్తుందని అన్నారు. ఈ చర్యలను కేంద్రం మానుకోకపోతే తెలంగాణ ప్రజలు బిజెపికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, బిఆర్ఎస్ సీనియర్ నేత పిటి.స్వామి, టిబిజికెఎస్ నాయకులు ఐలి శ్రీనివాస్, కొత్త సత్యనారాయణ రెడ్డి, దేవ వెంకటేశం, అక్రం, దశరథం, బదావత్ శంకర్ నాయక్, జావిద్ పాషా, బాణా కర్, ఐ.సత్యం, కర్క శ్రీనివాస్, సిరంగి శ్రీని వాస్ తదితరులున్నారు.

## భవన నిర్మాణ రంగాలకు కార్మిక సంఘం మండల కార్యవర్గం ఎన్నిక

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలోని పెరుక సంఘం ఆఫీస్‌లో ఆదివారం భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి హాజరై మాట్లాడుతూ... ప్రతి ఒక కార్మికుడు లేబర్ కార్డు తప్పనిసరిగా తీసుకుని వెల్ఫేర్ బోర్డు నుండి వచ్చే సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలని కార్మికులకు తెలియజేసిన వారు 55 సంవత్సరాలు దాటిన కార్మికునికి 5వేల రూపాయల పెన్షన్ ఇవ్వవలసిందిగా ఈఎస్ఐ హస్పటల్ సౌకర్యం, లక్ష బైకులు కాకుండా 10 లక్షల బైకులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం బలోపేతం కోసం గ్రామ కమిటి మండల కమీటీలు బలోపేతం కావాలని తెలిపారు. తద్వారా మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారని, అధ్యక్షులుగా రాచర్ల ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా సిరిసేటి రమేష్, నిదురు మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా కవ్వంపల్లి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గాజుల సమ్మయ్య, కనుకుంట్ల సతీష్, ప్రచార కార్యదర్శి రాచర్ల కుమారస్వామి, కోశాధికారి వేముల రమేష్, కార్యవర్గ సభ్యులుగా మోటం సారయ్య, మంజుల తిరుపతి, మాటూరి లక్ష్మణ్, తాళ్ళపల్లి సురేష్, జింకిరి కత్తులు, రవి, రాజులను కార్మికుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాసర్ల రాజయ్య, జిల్లా సీనియర్ నాయకులు బైరి శంకర్, జిగురు రాజయ్య, కార్మికులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దాసరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఆలయ కమిటి నాయకులు

ఓదెల, ప్రభాత వార్త:

నూతన సంవత్సరం సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి ఓదెల మండల నాయకులు, ఓదెల శ్రీ మల్లిఖార్జున దేవస్థాన పాలకవర్గం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓదెల శ్రీ మల్లిఖార్జున దేవస్థానం చైర్మన్ మేకల మల్లేశం యాదవ్, ఓదెల మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ నాయకులు, ఆకుల మహేందర్, బోడకుంట చిన్నస్వామి, ఆలయ ధర్మకర్తలు, ఆరెల్లి మొండయ్య, దాసరి రాజన్న, డాక్టర్ సతీష్, మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, కర్రె కుమారస్వామి, గ్రామశాఖ అధ్యక్షులు పోలోజు రమేష్, ఆలయ ఈవో బి. సదయ్య తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## ఇద్దరి అంధులకు చూపును ప్రసాదించిన కనకమ్మ

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం కొమిరె గ్రామ నివాసి గోలి కనకమ్మ ఇటీవల మరణించగా కుటుంబ సభ్యులు సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో ఎల్‌వి ప్రసాద్ ఐ బ్యాంక్ గాజుల సతీష్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదారాబాద్ ఐ బ్యాంక్‌కు పంపించారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుమారులు ప్రభు రెడ్డి, రాజిరెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కూతరు కోతిరెడ్డి శకుంతల కు సదాశయ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, ముఖ్య అతిధిగా జడ్‌పిటిసి గంట రాములు అభినందనలు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కోంఢ్ర వేణు, నవీన్, సుత్రాల రవి, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## ఆనంద నిలయంలో నూతన సంవత్సర వేడుకలు

జగిత్యాల,ప్రభాతవార్త :



ఈ నూతన సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు నింపి విజయ పథంలో పయనించాలని కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ అధినేత గుండేటి రాజు అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక జగిత్యాల ఆనంద నిలయంలో చిన్నారుల మధ్య నూతన సంవత్సరం వేడుకలను కేక్ కత్తిరించి,స్వీట్లు పంచి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆనంద నిలయం విద్యార్థి అర్చన యొక్క జన్మదినం సందర్భంగా వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, వార్డెన్ శభానా, మ్యాన ఉదయ్, భానుక ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## జాతీయ జంబోరి పోటీలకు వాగ్దేవి పాఠశాల విద్యార్థుల ఎంపిక

మల్యాల, ప్రభాత వార్త:



రాజస్థాన్ రాష్ట్రంలో జరిగే 18వ జాతీయ జంబోరి పోటీలకు మల్యాల మండల కేంద్రంలో చెందిన వాగ్దేవి విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులకు ఎంపిక అయినట్లు కరస్పాండెంట్ పోకల నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 4 నుండి 10 వరకు జరిగే ఈ పోటీలకు గాను జగిత్యాల జిల్లా తరపున పాఠశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులలో నలుగురు స్కౌట్, నలుగురు గైడ్‌గా ఎంపికైనట్లు ఆయన వివరించారు. జిల్లా నుండి ఎంపికైన విద్యార్థులకు స్కౌట్ జిల్లా కార్యదర్శి మధుసూదన్ రావు, జిల్లా జాయింట్ సెక్రటరీ హరిచంద్ర రావు, ట్రైనింగ్ కమీషనర్ నాగరాజు, ఆర్గనైజింగ్ కమీషనర్ వెంకటేశ్వర్లు అభినందించారు. అంతే కాకుండా తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల విద్యార్థులను వాగ్దేవి పాఠశాల కరస్పాండెంట్ నరేష్ అభినందించారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్ప ఆలయ వార్షికోత్సవం

మల్యాల, ప్రభాత వార్త:



మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప ఆలయ 7వ వార్షికోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్ప దీక్షాపరులు, భక్తుల ఆధ్వ ర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి వారి ఉత్సవ విగ్రహంతో ఊరేగింపు నిర్వహించి అనంతరం శివాలయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దీక్ష స్వాములు భక్తులు భజనలు నృత్యాలతో అయ్యప్ప దీక్షా స్వాములు భక్తులు భజనలు, నృత్యాలతో అయ్యప్ప ఆలయానికి చేరుకున్న అనంతరం మూలవిరాట్టుకు ప్రత్యేక అభిషేకాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంతేకాకుండా సాయంత్రం పడి పూజ మహోత్సవాన్ని కూడా వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక రిటైర్డ్ ఫారెస్టు అధికారి మిట్టపల్లి లక్ష్మణ్, అర్చకులు కృష్ణకాంత్, నిర్వాహకులు గాండ్ల వేణు, ఆకోజు శేఖర్, రామ్ మోహన్, మోహన్, రమేష్, శ్రీనివాస్, నరేష్, రాహుల్, లక్ష్మినారాయణ, గణేష్, శ్రావణ్, కృష్ణ, జనార్ధన్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## నూతన మున్నూరుకాపు సంఘ కార్యవర్గం ఎన్నిక

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామంలో మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలో నూతన ప్రెసిడెంట్‌గా చెక్కపల్లి సత్యం, వైస్ ప్రెసిడెంట్ గడిపల్లి గంగాధర్, కోశాధికారి మేడ మహేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వడ్లూరి తిరుపతి, కొల్లూరి ప్రభాకర్, మేడ సుధాకర్, వడ్లూరి నాగరాజు, వడ్లూరి రవి, చెక్కపల్లి తిరుపతి, చెక్కపల్లి గౌరయ్య, చెక్కపల్లి రాజన్న, చెక్కపల్లి గంగాధర్, మున్నూరుకాపు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషి చేస్తానని, ప్రభుత్వ పాఠశాలలను పూర్తి స్థాయిలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ జిల్లా శాఖ రూపొందించిన 2013 వాల్ క్యాలెండర్లను ఆవిష్కరించి మాట్లాడుతూ మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలన్నిటిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని,ఈ ప్రాంత ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయుల వెంట ఉంటానని తెలిపారు.చక్కటి కార్యక్రమాలతో ముందుకు వెళుతున్న తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయులని అభినందించారు.అందరం కలిసి ప్రభుత్వ



పాఠశాలల్లో నాణ్యమైన విద్య,మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేద్దామని అన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేసి అభినందించారు.తపస్ నాయకులు మాట్లాడుతూ బదిలీలు ప్రమోషన్లు వెంటనే ఇప్పించాలని 317 జీవో ద్వారా బదిలీ అయిన టీచర్ల సమస్యలు పరిష్కరించాలనీ ఉపాధ్యా యుల ఆర్థిక పరమైన అంశాలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య, బోయినపల్లి ప్రసాదరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆయిల్నేని నరేంధర్‌రావు,రాష్ట్ర ఉపాధ్యాక్షుడు వొడ్నాల రాజశేఖర్,వార్డ్ కౌన్సిలర్ చుక్క నవీన్,రాష్ట్ర బాధ్యులు గడ్డం మైపాల్‌రెడ్డి,రాజేంధ్రప్రసాద్,మహిళా కో కన్వీనర్ శ్రావణి,జిల్లా ప్రచార కార్యదర్శి రామకృష్ణ, జిల్లా నాయకులు గుర్రాల ప్రేమ్ సాగర్,అందే శివ ప్రసాద్,కాశెట్టి రమేష్,కన్నవేణి మల్లారెడ్డి, జగిత్యాల మండల అధ్యక్షులు ప్రధాన కార్య దర్శులు రఘు నందన్, రాజేంధర్,రమేష్, రజినీకాంత్, వివిధ మండలాల రాష్ట్ర జిల్లా బాధ్యులు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సూపర్ లగ్జరీ బస్సు ప్రారంభం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ఆర్టీసీ డిపోకు నూతనంగా వచ్చిన సూపర్ లగ్జరీ బస్సు సర్వీసులను జగిత్యాల డీటీఓ శ్యాముల్ నాయక్, ఎంవీఐ రంజిత్, డిపో మేనేజర్ ప్రసూన్న లక్ష్మిలు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీటీఓ శ్యాముల్ నాయక్ మాట్లాడుతూ టీఎస్ ఆర్టీసీ ఎండిగా సజ్జనార్, చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్‌లు వచ్చినప్పటి నుండి వినూత్నమైన కార్యక్రమాలు చేపడుతూ సంస్థను లాభల బాటలోకి తీసుకువస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ ఫోర్‌మెన్ తిరుపతి, సెక్యూరిటీ కానిస్టేబుల్ మహేందర్‌రెడ్డి, సూపర్‌వైజర్‌ల్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల కేంద్రంలో పల్లెమీది బస్టాండ్ చౌరస్తాలో ఆదివారం బిఆర్ఎస్ గ్రామశాఖ పార్టీ అధ్యక్షుడు పిట్టల మధు ఆధ్వర్యంలో 2023నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాని ముఖ్య అతిథిగా మానకొండూర్ జడ్పీటీసీ శేఖర్‌గౌడ్ పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా శేఖర్‌గౌడ్ మాట్లాడుతూ 2023నూతన సంవత్సరంలో మండల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నెల్లి మురళి, బిఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

## టాలెంట్ విజేతలకు బహుమతులు


కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని కింగ్స్ గార్డెన్‌లో ఈద్‌గాహ్ మసిద్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సీరతున్నబీ టాలెంట్ అండ్ కాంపిటేషన్ టెస్ట్ నిర్వహించారు. ఈ పోటీలో సీనియర్స్ విభాగంగా మహమ్మద్ జాకీర్ ప్రథమ బహుమతి రూ. 7వేలు, షహెద బేగం ద్వితీయ బహుమతి రూ. 5వేలు, సయ్యద తాహూర అమ్‌మన్ తృతీయ బహుమతి రూ. 3వేలు, జూనియర్ విభాగంలో ముస్‌తాజ్ శీరాహ్ రూ. 5వేలు, జవాత తస్‌నీమ్ ద్వితీయ బహుమతి రూ. 3వేలు, సమీర ముస్కాన్ తృతీయ బహుమతి రూ. 2వేలను అందజేశారు. ఈ సందర్భంగా వక్త మౌలానా అబ్దుల్ కరీం ఖురాన్ పఠనంతో ఆరంభం కాగా, ప్రముఖవక్త మేలానా మహ్మద్ మజహర్‌ఖాస్మీ విద్య-సంస్కృతీ అనే అంశంపై అవగాహన క ల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవూఫ్, మౌలానా లాయిఖ్, వసీం, రహీం, ఫసియొద్దీన్, సద్దిఖీ జావిద్, జైనొద్దీన్, రహీం, షకీల్, అఖిల్, అబూబకర్, నిజాం, అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ ఆలయానికి ఆర్థిక సాయం

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని భూషణ్‌రావుపేట్ గ్రామంలో గీతా కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రేణుక ఎల్లమ ్మ దేవాలయం నిర్మాణం కొనసాగుతుంది. కాగా ఆలయంలో ఎల్లమ్మ విగ్రహ ఏర్పాటు కోసం రూ. లక్ష వెచ్చించి గడ్డం లక్ష్మీ-భూమారెడ్డి దంపతులు విగ్రహ దాతగా నిలిచారు. గ్రామంలో కొత్తగా గ్రామ పంచాయితీ భవన నిర్మాణం కోసం స్థలం లేకపోవడంతో గ్రామం ప్రతినిధులు స్థలం కోసం ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకొని తన సొంత భూమి సర్వే నెంబర్ 45లో నాలుగు గుంటల భూమి విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. గతంలో ఆరోగ్య ఉప కేంద్రం కోసం 4గుంటలు స్థలం ఇచ్చారు. భూదాత లక్ష్మీభూమారెడ్డిలకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

కోరుట్ల వార్త

## పాలనలో మోడీ, కెసిఆర్ సర్కారులు విఫలం

### - దేశం మేలు కోరుకునే పార్టీ కాంగ్రెస్సే

### - మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పాలనలో కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కెసిఆర్ సర్కారులు పూర్తిగా విఫలం అయ్యాయని మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. వీరి పాలనలో అన్ని వర్గాలు సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. పెద్దపల్లి పట్టణంలోని రజక సంఘం నాయకులు, 12, 34, 35, 36వ వార్డులకు చెందిన మహ్మద్ సాజిద్, మహ్మద్ వక్కేల్, రియాజ్, నదీమ్, సాధిక్, షాహాజ్, రఫీక్, జైలేల్, బొడ్డుపల్లి సంపత్ కుమార్, బొడ్డుపల్లి వెంకటేష్, ముస్లిం యువకులు 150 మంది బిఆర్ఎస్, బిజెపిల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే చింత కుంట విజయరమణా రావు వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రాన్ని తెచ్చిన, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహానాయకులున్న పార్టీ కాంగ్రెస్సని అన్నారు. మోడీ, కెసిఆర్ సర్కారులు అధికారంలోకి వచ్చాక.. ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ అరిగోస పెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో చేసిన అభివృద్ధే తప్ప వీరు ప్రత్యేకంగా చేసింది ఏమీ లేదని ఆరోపించారు. దేశం మేలు కోరుకునే పార్టీ కాంగ్రెస్సేనని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉంటేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో రానున్న రోజుల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానని కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ వాసాల వినయ్ అన్నారు. జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, బీసీ యువజన సంఘ రాష్ట్ర అధ్యక్షుడు నీల వెంకటేష్, రాష్ట్ర సంక్షేమ కార్యదర్శి కేసపెద్ది శ్రీధర్‌రాజు, యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ రాజ్‌కుమార్ ఆదేశాల మేరకు స్థానిక సమావేశం ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ యువజన రాష్ట్ర కార్యదర్శి శికారి గోపి, సంయుక్త కార్యదర్శి రాజేంద్రప్రసాద్‌ల ఆధ్వర్యంలో యువజన సంఘ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వీరిలో నియోజకవర్గ యువజన సంఘం ఇంచార్జీగా వాసా వినయ్, పట్టణాధ్యక్షునిగా ఎనుగందుల తిరుపతి, ఉపాధ్యక్షులుగా మాలెపు వంశీలను నియమిస్తూ నియామక పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్‌కుమార్, అనీల్, నవీన్, రవి, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా నూతన సంవత్సరం వేడుకలు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సరం వేడుకలు ప్రశాంతంగా



జరిగాయని జిల్లా ఎస్పీ సింధూ శర్మ అన్నారు.ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండ పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడపడం,ట్రిబుల్ రైడింగ్,అతివేగం,అజాగ్రత్తగా వాహనాలు నడిపిన పలు వాహనాలను గుర్తించడం జరిగిందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 31న రాత్రి నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 128 మంది పట్టుబడడం జరిగిందని తెలిపారు.అనంతరం వారికి కౌన్సిలింగ్ నిర్వహించడంతో పాటు చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. అధికారులు, సిబ్బంది, బృందాలుగా ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించడం జరిగింది.

## రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు న్యూఇయర్ శుభాకాంక్షలు

*వెల్గటూర్,ప్రభాతవార్త :*



2013 ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా వెల్గటూర్, ఎండపల్లి మండలాలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నేతలు ఆదివారం కరీంనగర్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలిసి పూలగుచ్ఛం అందజేసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వెల్గటూర్ జడ్పిటిసి బి.సుధారాణిరామస్వామి,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చల్లురి రామచంద్రంగౌడ్,ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, ఎండి రియాజ్,గోళి రత్నాకర్,కొప్పుల సురేష్,కునమల్ల లింగయ్య, పొడేటి సతీష్,సుధాకర్‌రావు,గూడ రాంరెడ్డి,యేలేటి కృష్ణరెడ్డి, సర్పంచ్‌లు బోడకుంటి రమేష్,కొప్పుల విద్యాసాగర్,గెల్లు శేఖర్,గంగుల నగేష్,మారం జలేందర్‌రెడ్డి,బాలసాని రవి,ముల్కాల గంగారాం,పొన్నం తిరుపతి, రాజేశ్వర్‌రెడ్డి, మెతుకు స్వామి, గొల్లపల్లి మల్లేషం,లక్ష్మణ్,పడిదాం మోగిలి,కంది విష్ణు,ద్యావనపల్లి ఎల్లయ్య,బిటుకు శ్రీహరిలు,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు

*చందుర్తి, ప్రభాతవార్త.*

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ప్రహల్లాద పర్వతంపై వెలసిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఆలయంలో ప్రాత కాల పదవ పాశురాన్ని అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంత చార్యులు ఆధ్వర్యంలో వినిపించారు. ఈ సందర్భంగా మహిళలు కుంకుమార్చన చేశారు. ధనుర్మాస ఉత్సవాలతో బండపల్లి గ్రామంలో భక్తి పారవశ్యం నెలకొంది. ఆలయంలో సాయంత్రం కూడా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పెద్ద ఎత్తున భక్తులు ధనుర్మాస ఉత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

# ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులకు ముఖ్యమంత్రి సుముఖం

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

ఉపాధ్యాయుల బదిలీలు,పదోన్నతులు కల్పించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సుముఖంగా ఉన్నారని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.పి.ఆర్.టి.యు జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆదివారం హాజరై, పిఆర్‌టియు టిఆర్‌టియు జగిత్యాల జిల్లా 2013 సంవత్సరపు క్యాలెండరును ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, ఉపాధ్యాయులు చాలా సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను జనవరి నెలలో నిర్వహించడానికి ముఖ్యమంత్రి సుముఖంగా



ఉన్నారని,అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులను వెచ్చిస్తుంది కావున ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు యాళ్ల అమర్‌నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయినిపల్లి ఆనంద్ రావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎవిఎన్ రాజు, బొమ్మ కంటి రవి,వూటూరి మహేష్, సంది శ్రీనివాస్ రెడ్డి, వెంకట సుదీర్, మహిళా నాయకులు వుజగిరి జమున, సురేఖ, అనిత, వసంత, చందన, విద్య, పద్మ, తరంగిణి, నాగరాణి, రాష్ట్ర జిల్లా బాధ్యులు సత్యరాజ్, సత్య నారాయణ రావు,పొన్నం రమేష్, రాజగోపాల్, లింగారెడ్డి,మచ్చ రాజశేఖర్, అనిల్,భూపాల్, విజయ్ 18 మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు,రిటైర్డ్ టీచర్లు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా మేరు సంఘం అధ్యక్షునిగా గట్ల రమేష్

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా మేరు సంఘం అధ్యక్షునిగా పట్టణానికి చెందిన గట్ల రమేష్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.జగిత్యాల పట్టణ మేరు సంఘం కార్యాలయంలో జరిగిన జిల్లా సర్వసభ్య సమావేశంలో పలు అంశాలు చర్చించి,మూడు సంవత్సరాల కాలపరిమితి నిమిత్తం జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.జిల్లా ప్రధాన కార్యదర్శిగా కోరుట్ల పట్టణానికి చెందిన కొట్టురి రమేష్,జిల్లా కోశాధికారి రామగిరి శ్రీనివాస్‌లను సభ్యులు ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకున్నారు.పట్టణ అధ్యక్షుడు మాడిశెట్టి మల్లేషం,ప్రధాన కార్యదర్శి రాపర్తి గణేష్,కోశాధికారి మ్యాతరి మహేష్,గట్ల హన్మండ్లు,గట్ల ప్రతాప్,ఎన్నికల అధికారులు సంఘం శ్రీధర్,వోదెల గంగాధర్,ఆయా మండలాల బాధ్యులు రాపర్తి నర్సయ్య,కర్నె సంతోష్,రామగిరి గౌరయ్య,రాపర్తి వినోద్,వెన్న శేఖర్,గట్ల శ్రీనివాస్,దికొండ గంగాధర్,రామగిరి లక్ష్మణ్,మాడిశెట్టి సత్యనారాయణ,గట్ల బాలయ్య,గట్ల రమేష్,సంఘ భూమేశ్వర్,గట్ల రాధకిషన్,రాగిల్ల నారాయణ,పలువురు కుల సభ్యులు పాల్గొన్నారు.

## టిబిజికెఎస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



2023 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గోదావరిఖనిలోని టిబిజికెఎస్ కేంద్ర కార్యాలయంలో జిఎం కమిటీ సభ్యులు వడ్డెపల్లి శంకర్ అధ్యక్షతన ఆదివారం వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి హాజరై కేక్ కట్ చేసి పంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం సింగరేణి ఉద్యోగులందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తిలో లక్ష్యాలను సాధించాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, కార్మికులకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నూనె కొమురయ్య, కనకం శ్యాంసన్, పుట్ట రమేష్, మండల రమేష్, శేషగిరి, నారాయణ, మల్లేష్, క్రిష్ణమూర్తి, రామస్వామి, వెంకటేష్, మల్లేష్, చెల్పూరి సతీష్, మాసాడి సాయి కుమార్, సత్యనారాయణ, అంజయ్య, పోచన్న తదితరులున్నారు.

## ఈర్తి మధుకర్ యాదవ్‌ను ఘనంగా సన్మానించిన బిజెపి నాయకులు

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*




బిజెపి యువ మోర్చా జగిత్యాల జిల్లా మాజీ అధ్యక్షులు ఈర్తి మధుకర్ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా వారిని గొల్లపల్లి మండల సీనియర్ నాయకులు శాలువాతో ఆదివారం సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి బరిగెల భూమయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు పాదం మహేష్ పటేల్,మాజీ జిల్లా కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి రవి,ఊట్కూరి సత్యనారాయణరెడ్డి,సింహాచలం సత్తన్న,శ్రీకోటి నీలకంఠం,బుర్రవేని తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాభవన్‌లో నూతన సంవత్సర వేడుకలు

### కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్‌కట్ చేసిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో ఆది వారం నూతన సంవత్సర వేడు కలను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా కేక్‌కట్ చేశారు. డిసిసి అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో పాటు ప్రజా ప్రతి నిధులు,మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఎమ్మెల్సీని కలిసి పుష్ప గుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.సీనియర్ కార్యకర్త మహిమూద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.జగిత్యాల క్లబ్ కార్యదర్శి పెద్దిరెడ్డి రవీంధర్‌రెడ్డి, క్లబ్ సభ్యులు,ఇతర నాయకులతో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో తెలంగాణ ప్రజలు సుఖ,సంతోషాలతో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,పిసిసి సభ్యులు గిరినాగభూషణం,పిసిసి కార్యనిర్వాహణ కార్యదర్శి బండ శంకర్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెప్లి దుర్గయ్య,వర్తక సంఘం అధ్యక్షుడు కమటాల శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్లు గాజుల రాజేంధర్,పులి రాము,దినేష్‌రాజ్,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా మధు,పట్టణ మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు నేహాల్,రియాజ్, మహమూద్,కిషోర్,ప్రదీప్,రాజేంధర్,సతీష్,గంగాధర్ పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# డివిజన్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి డివిజన్ కేంద్రంతో పాటు మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లో ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. కాగా 2022కు వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పట్టణంలో యువకులు, ప్రజలు, పిల్లలు ఆనందోత్సహాల మధ్య డిజే సౌండ్‌లతో ధూం ధాంగా సంబురాలు జరుపుకున్నారు. ప్రతి ఒక్కరు ఒకరికొకకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటూ స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. పలు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో, కార్యాలయాల్లో కేక్‌లు కట్ చేస్తూ బాణసంచా పేల్చి కోలహాలాల మధ్య సంబురాలు జరుపుకున్నారు. పలు చోట్ల సాంస్కృతి కార్యక్రమలు నిర్వహించారు.



**అయ్యప్ప ఆలయంలో జువ్వాడి ప్రత్యేక పూజలు..**

నూతన సంవత్సరం సందర్భంగా పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ధర్మపురి ఆలయ మాజీ చైర్మెన్ జువ్వాడి కృష్ణారావు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కోరుట్ల నియోజక వర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అలాగే ఈ సంవత్సరం రాష్ట్ర ముఖ్యమంత్రి మనసు మారి ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పున:ప్రారంభించేలా చేయాలని దేవుడిని వేడుకున్నట్లు తెలిపారు. అలాగే నియోజకవర్గ ప్రజలకు ఏ ఇబ్బంది కల్గకుండా చూడాలని ప్రజలపై కరుణ చూపాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అందె మారుతి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన మాల సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ 2023ను ఎంపిపి మారు సాయిరెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపిపి సాయిరెడ్డిని మాల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటంతో కూడిన క్యాలెండర్ ముద్రించడం అభినందనీయమని, అంబేద్కర్ ఆశయ సాదనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి నేరేళ్ళ లక్ష్మిరాజం, చింతల వినోద్, నాయకులు నేరేళ్ళ లక్ష్మిరాజం, చింతల వినోద్, గంగనర్సయ్య, పిఎసిఎస్ కేసిరెడ్డి నవీన్‌రెడ్డి, నాయకులు చౌట్‌పల్లి అంజయ్య, లక్ష్మణ్, ఉమ్మడి సుధాకర్, లక్ష్మినర్సయ్య, సృజన్, మెడిచెల్మెల రవి, దుద్దుల తిరుపతి, రాజేష్, తిపిరెడ్డి జీవన్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కలిసిన లింగారెడ్డి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొమొరెడ్డి లింగారెడ్డి ఆదివారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొమొరెడ్డి లింగారెడ్డి మాట్లా డుతూ కోరుట్ల నియోజక వర్గంలోని పలు సమస్యలను రేవంత్‌రెడ్డి అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో హత్ సే హత్ మిలావ్ కార్యక్రమంలో భాగంగా కోరుట్ల నియోజకవర్గంలో పర్యటిస్తానని తెలిపినట్లు పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని, ప్రతి కార్యకర్త కాంగ్రెస్ గెలుపుకు కృషి చేసేలా చూడాలని సూచించినట్లు తెలిపారు.

## లక్ష్మణ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల అర్బన్ మండల అంబారిపేట గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన రౌరుపుల లక్ష్మణ్‌కు చెందిన ఇల్లు శనివారం కరెంట్ షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధం కాగా ఆదివారం లక్ష్మణ్ కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని అధైర్య పడవద్దని అండగా ఉంటామని తెలిపిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ 10 వేల ఆర్థికసహాయం అందజేశారు.వెంట సర్పంచ్ గంగాధర్‌గౌడ్,ఎంపిటిసి మల్లారెడ్డి,ఉప సర్పంచ్ నారాయణ,నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు ఆది మల్లేషం,అది గంగారెడ్డి, గొనెల బక్కన్న,శంకర్,యూత్ అధ్యక్షుడు గొడిశెల తిరుపతి,తక్కురి మల్లేషం, సర్పంచుల ఫోరం చెరుకు జాన్,సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి ఎస్సైగా శ్యామ్ రాజ్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లి నూతన ఎస్సైగా గాజుల శ్యామ్‌రాజ్ ఆదివారం పదవి బాధ్యతలు స్వీకరించారు. కాగా మెట్‌పల్లి ఎస్సైగా పనిచేసిన ఎస్సై సదాకర్ జగిత్యాల పిఎస్‌కు బదిలీకాగా ఆయన స్థానంలో శ్యామ్‌రాజ్ కోరుట్ల నుండి మెట్‌పల్లి ఎస్సైగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. కాగా పలువురు నూతన ఎస్సైకు శుభాకాంక్షలు తెలిపారు.

## హోలిషాలోమ్ చర్చిలో ప్రార్థనలు

చొప్పదండి ప్రభాతవార్త:

పట్టణంలోని హోలిషాలోమ్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలను నూతన



సంవత్సరం సందర్భంగా నిర్వహించారు. బిషప్ డా. గుండేటి శాంతికుమార్ సందేశాన్ని అందించారు. నూతన సంవత్సరంలో ప్రతిఒక్కరు బాగుండాలని దేవునికి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా అదిక సంఖ్యలో భక్తులు హజరై ప్రార్థనలను ఉపన్యాసాన్ని విన్నారు. డా. గుండేటి శాంతికుమార్ అగ్నస్ వయోల ప్రార్థనలు చేసి అందరిని దీవించారు.

## సుందరగరిలో నయనానందకరం.

### ఎంపిపి శ్రీరాం మధూకర్ స్వేత ఆధ్వర్యంలో కొనసాగుతున్న హోమాలు యాగాలు

ప్రభాతవార్త,గంగాధర..



కరీనగర్ జిల్లా గంగాధర మండలం మధురానగర్‌లో గ్రామం లోని సుందం ొగిరిలో ఎంపిపి శ్రీరాం మధూకర్ స్వేత దంపతులు నిర్మించిన అయ్యప్ప దేవాల యంలో దంపతుల ఆద్వర్యంలో వేద మంత్రోచ్చారణల మధ్య శత చండీహోమం పూర్ణాహుతి ఆదివారం నయనా నందకర ంగా సాగింది. గత ఐదు రోజులుగా శతచండీహోమం, సుదర్శణ యాగం, సువాసిని కన్యక పూజతో పాటు ఇత్యాధిపూజ కార్యక్రమాలు జరిపారు. పూర్ణాహుతికి హాజరైనా 108మంది మంది మహిళలకు పసుపు కుంకుమ, చీరలు, తాంబూలాలను మధూకర్‌స్వేతా దంపతులు ప్రధానం చేశారు.ఈనెల 3న అయ్యప్పపడిపూజ జరుగుతుంది .తెలిపారు. 14న మకరజ్యోతి దర్శనం కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమాలకు అయ్యప్ప భక్తులతో పాటు గ్రామాలల నుండి భక్తులు పెద్దసంఖ్యలో హాజరౌతున్నారు.

## కేంద్రం నిధులు దారి మళ్లిస్తున్న కెసిఆర్

### - జిల్లా బిజేపి ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ

చొప్పదండి ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తే ఆ నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారిమళ్లించి వాడుకోవడం సరికాదని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మి నారాయణ అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి కె. చంద్రశేఖర్రావు ఈ నిధులను డైవర్టు చేసుకోవడం అలవాటుగా మారిందని ఇలా చేయడం సిగ్గుచేటని అన్నారు. పంచాయితి రాజ్ నిదులను దుర్వినియోగ పరుస్తూ గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు తెలియకుండా అధికారుల సహాయంతో డిజిటల్ కీ లతో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ నిధులను మల్లించడంతో గ్రామాల అభివృద్ధి కుంటు పడుతుందని అన్నారు. గ్రామాల అభివృద్ధికి నిధులు విడుదల చేస్తే ఇతరవాటికి మళ్లించడం సరికాదని అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులను తక్షణమే కేంద్ర ప్రభుత్వ నిధులను గ్రామ పంచాయితిలకు జమ చేయాలని డిమాండ్ చేశారు.

## సుందరగరిలో నయనానందకరం.

### వేదమంత్రోచ్చారణలమధ్య సాగిన శత చండీహోమం ఎంపిపి శ్రీరాం మధూకర్ స్వేత ఆధ్వర్యంలో కొనసాగుతున్న హోమాలు యాగాలు

ప్రభాతవార్త,గంగాధర..

కరీనగర్ జిల్లా గంగాధర మండలం మధురానగర్‌లో గ్రామంలోని సుందం ొగిరిలో ఎంపిపి శ్రీరాం మధూకర్ స్వేత దంపతులు నిర్మించిన అయ్యప్పదేవాలయంలో దంపతుల ఆద్వర్యంలో వేదమంత్రోచ్చారణలమధ్య శత చండీహోమం పూర్ణాహుతి ఆదివారం నయనానందకర ంగా సాగింది. గత ఐదు రోజులుగా శతచండీహోమం,సుదర్శణయాగం,సువాసిని కన్యక పూజతో పాటు ఇత్యాధిపూజ కార్యక్రమాలు జరిపారు. పూర్ణాహుతికి హాజరైనా 108మంది మంది మహిళలకు పసుపు కుంకుమ, చీరలు, తాంబూలాలను మధూకర్‌స్వేతా దంపతులు ప్రధానం చేశారు.ఈనెల 3న అయ్యప్పపడిపూజ జరుగుతుంది .తెలిపారు. 14న మకరజ్యోతి దర్శనం కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమాలకు అయ్యప్ప భక్తులతో పాటు గ్రామాలల నుండి భక్తులు పెద్దసంఖ్యలో హాజరౌతున్నారు.

## ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మున్సిపల్ కౌన్సిలర్లు నూతన సంవత్సర వేడుకలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో నూతన సంవత్సరం సందర్భంగా జగిత్యాల మున్సిపల్ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలలో భాగంగా కేక్‌కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.

# సాహిత్యం జీవితాన్ని ఉన్నతీకరిస్తుంది

**- జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య**



సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త : సాహిత్యం జీవితాన్ని ఉన్నతీకరిస్తుందని జిల్లా గ్రంథాయల చైర్మన్ ఆకునూరి శంకరయ్య అన్నారు. ఆదివారం జిల్లా గ్రంథాలయంలో వాసరవేణి లక్ష్మీ నర్సయ్య ఫౌండేషన్, తెలంగాణ వివేక రచయితల సంఘం, రాజన్న సిరిసిల్ల జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ వాసరవేణి పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. గౌరవరాజు సతీష్ కుమార్‌కు వాసరవేణి పరశురాం బాల సాహిత్య పురస్కారంతో పాటు నగదు, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ పురస్కారాలు మరింత ఉత్సాహన్ని, బాధ్యతను పెంచుతాయన్నారు. అవార్డు గ్రహీత సతీష్ కుమార్ బాలసాహిత్య పరిశోధనకు తగ్గట్టుగా వాసరవేణి పురస్కారం లభించడం హర్షనీయమన్నారు. ఈ పురస్కారం స్ఫూర్తితో తాము కూడ గ్రంథాలయం నుంచి భవిష్యత్తులో పురస్కారాలను అందించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సి పాల్ కనకశ్రీ విజయ రఘునందన్, రాజన్న సిరిసిల్ల రచయితల సంఘం అధ్యక్షుడు ఎలగొండ రవి, ఉపాధ్యక్షులు వెంగల లక్ష్మన్, బూర దేవానందం, జనపాల శంకరయ్య, బాలసాహితివేత్తలు కందేపి రాణి ప్రసాద్, డాక్టర్ వాసరవేణి పర్శ రాములు, ఉండ్రాల రాజేశం, పెందోట వెంకటేశ్వర్లు, కందాల కార్తీక్ రెడ్డి, రాచర్ల వెంకన్న, దుంపెన రమేశ్, ఇమ్మడోజు మహేందర్, శివాలభక్తర్, వాసరవేణి దేవరాజ్, వాసరవేణి లక్ష్మి, రాజు తదితరులు పాల్గొన్నారు.




## నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఏఐసిసి కార్యదర్శి

మంథని రూరల్ - ప్రభాతవార్త



యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బండ కిశోర్‌రెడ్డి, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి నరేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో తయారు చేసిన 2023 క్యాలెండర్‌ను ఆదివారం ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు ఆవిష్కరించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డి, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్, కిసాన్‌సెల్ రాష్ట్ర నాయకుడు శశిభూషణ్ కాచే, కౌన్సిలర్లు పెండ్రు రమసురేశ్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, రావికంటి సతీష్, మాజీ జడ్పీటీసీ మూల సరోజన, కాంగ్రెస్ నాయకులు ఆజీంఖాన్, జంజర్ల శేఖర్, మంథని సత్యం, ఎరుకల ప్రవీణ్, మద్దెల రాజయ్య, గోటికార్ కిషన్, భండారి ప్రసాద్, అక్కపాక సది, రామగిరి మండల అధ్యక్షుడు తోట చంద్రయ్య, ముత్తారం అధ్యక్షుడు రాముర్తి, జిల్లా సోషల్‌మీడియా ఇంచార్జ్ అరెల్లి కిరణ్‌గౌడ్, కుడుదుల వెంకన్న, ఇందారం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు గృహంలో నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అన్ని గ్రామాల్లో సర్పంచులు యువకులు కేకులు కట్ చేసి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ కొత్త సంవత్సరంలో అడుగుపెడుతున్నాందుకు కేకులు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ప్రతి ఒక్కరికి మంచి జరిగి సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక,సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు మాడకొండల్‌రెడ్డి,సర్పంచులు బూర్ల సింధుజ, కె.వెంకటేశ్వరరావు,కొండయ్య,రాజా,దుగ్యాల శ్వేత,గొల్లె కావేరి,తంగేళ్ల స్వప్న, ఐలయ్య యాదవ్, సింగిరెడ్డి,ఎల్లమ్మ,ప్రభావతి,గోపు విజేందర్‌రెడ్డి, తిరుమల, సౌమ్య, సింగిల్ విండో చైర్మన్లు గోపు విజయభాస్కర్‌రెడ్డి, వేణుగోపాల్‌రావుతో పాటు యువకులు,కార్యకర్తలు నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు.

## చెన్నకేశవ ఆలయంలో ఘనంగా కుంకుమ పూజలు

**-తరలివచ్చిన మహిళలు**

**-నూతన సంవత్సరంతో ప్రత్యేక పూజలు**

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం సుద్దాలలోని చెన్నకేశవ ఆలయంలో ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు. ఆదివారం ఆలయంలో ధనుర్మాసంను పురస్కరించుకొని ఆలయ అర్చకులు కుంకుమ పూజలు చేపట్టారు. కొత్త సంవత్సరం, కుంకుమ పూజలు కావడంతో అధిక సంఖ్యలో మహిళ భక్తులు తరలి వచ్చారు. ఈ యేడాది మొత్తం భర్తలు, కుటుంబం చల్లగా ఉండాలని, భగవంతుడు ఎప్పుడు వారిని చల్లగా చూడాలని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు వారికి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మంగళగిరి లక్ష్మయ్య, మంగళగిరి కిష్టయ్య, మంగళగిరి వేణు,మంగళగిరి చక్రపాణి, భక్తులు ఉన్నారు.

## మిడ్‌మానేర్ కాలువ నీరు మరో నాలుగు రోజుల్లో విడుదల ?

**మిడ్‌మానేర్ ఈఈని ఫోన్‌లో సంప్రదించిన ప్రభాతవార్త**

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలోని వివిధ గ్రామాల మీదుగా తోటపల్లి రిజర్వాయర్ మిడ్ మానేర్ కాలువ ద్వారా వచ్చే సాగు నీటి సదుపాయం ఉన్న విషయం తెలిసిందే. ఇట్టి సాగునీటి వినియోగం కోసం రైతులు గత కొద్ది రోజులుగా ఎదిరిచూస్తున్నారు. ఇప్పటికే విడుదల చేయాల్సిన సాగునీటి జాప్యం పై రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ సీజన్‌లో పొలాలు దున్నటంతో బాటు వరి పంట నాటు వేయాలా వద్దా అనే సందిగ్దంలో రైతులు ఉన్నారు. అసలు ఈ సీజన్‌కు మిడ్‌మానేర్ నీటిని విడుదల చేస్తారా లేదా అని ఆవేదన చెందుతున్నారు. ఈ నీటి సమస్య అంశంపై పలువురి రైతుల అభ్యర్థన మేరకు మిడ్‌మానేర్ ఈఈ రమేష్‌ను నీటి విడుదలపై ప్రభాతవార్త ఆదివారం రోజున ఫోన్ ద్వారా సంప్రదించగా జనవరి 4లేదా 5వ తేదీల్లో నీటి విడుదల చేస్తామని ఈఈ అన్నారు. ఈఈ ఇచ్చిన సమాచారం మేరకు నీటి విడుదలపై స్పష్టత రావడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. మరో నాలుగైదు రోజుల్లో మిడ్‌మానేర్ కాలువ ద్వారా నీటి విడుదలపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రాఘవపట్నంలో ఘనంగా పోచమ్మ తల్లికి బోనాలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో ఘనంగా పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. రాఘవ పట్నం గ్రామంలో మంగళ వారం ఎల్లమ్మ పండుగ జరుగుతున్నందున ముందుగా పోచమ్మ తల్లికి ఆది వారం బోనాలు సమర్పించారు. ఒక వ్యక్తికి జీవన భృతి కలిగించి పోసించే తల్లిపోచమ్మ అన్నమాట.ఎల్లమ్మ తల్లి తన భక్తులకి ఎటువంటి వ్యాధులు రాకుండా నివారించేదైతే,పోచమ్మ పోషణ కలిగిస్తుంది.అమ్మవార్లకు బోనాలు తీసి పరమాన్నాన్ని నైవేద్యంగా సమర్పిస్తారు.ఏ రకంగా పండుగ చేసినా,ఏ పేరునా పిలిచినా అమ్మవార్ల కరుణతో దయ తలుస్తారని గ్రామాన్ని చల్లగా కాపాడుతారని భక్తుల నమ్ముకుంటారు.

## బీమ్ కోరేగాం విజయోత్సవ వేడుకలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గోదావరిఖనిలో బీమ్ కోరేగాం విజయోత్సవ సంబురాలను నిర్వహించారు. ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యనిర్వాహక కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మైస రాజేష్, బహుజన నాయకులు పెద్దంపేట శంకర్ హాజరయ్యారు. ముందుగా టి జంక్షన్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం అంబేద్కర్ భవన్‌లో కేక్ కట్ చేసి పంచారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోగుల రంగయ్య, శనిగరపు రామస్వామి, దుబాసి బొందయ్య, బొట్ల స్వామి, యాసర్ల చిరంజీవి, అశోక్, పాలుగంటి కనకయ్య, రాయనర్సు, శంకర్ తదితరులున్నారు.

## ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డివిజన్ పోలీసులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను ఆదివారం కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి ప్రకాష్,సిఐలు కిషోర్, కృష్ణకుమార్,ఎస్ఐలు పాల్గొన్నారు.



# వామ్మో.. చిరుత



- మరిమడ్లలో,మల్కపేట ప్రాజెక్ట్‌లో చిరుతపులి సంచారం
- గొర్రెల మంద పై దాడి - గొర్రె మృతి - పరుగులు పెట్టిన గొర్రెల కాపరులు

**కోనరావుపేట,ప్రభాతవార్త:** కోనరావుపేట మండలం మరిమడ్ల అటవీప్రాంతంలో చిరుత సంచారంతో స్థానికులు భయాందోళనకు గురి అవుతున్నారు. ఆదివారం గొర్రెల కాపరులు గొర్రెల మందతో మానాల రోడ్డు వెంట అటవీ ప్రాంతానికి మేతకు తీసుకువెళ్లారు. దోమాల లొద్ది ప్రాంతంలో గొర్రెల మంద పై ఒక్కసారిగా చిరుతపులి దాడిచేసింది. చిరుత పులిని చూసిన గొర్రెల కాపరులు అక్కడి నుంచి పరుగులు పెట్టారు. ఒక గొర్రె పై దాడి చేసి చిరుతపులి చంపింది. ఈ దాడిలో బైరి పెద్ద మొండయ్యకు చెందిన గొర్రె మృతి చెందింది. అదేవిధంగా మల్కపేట ప్రాజెక్ట్‌లో ఆదివారం అడవికి వేటకు వెళ్లిన వేటగాళ్లకు కూడా చిరుతపులి కనిపించడండతో ఊళ్లోకి పరుగులు పెట్టినట్లు తెలిసింది. అడవి పంది వేటగాళ్ల బిగించిన ఉచ్చు చిక్కుకోవడంతో దానిని తీసుకవచ్చేందుకు వెళ్లిన వేటగాళ్లకు చిరుత కనిపించడంతో బతుకు జీవుడా అంటూ పరుగు పెట్టారు. ఈ ప్రాంతంలో రెండు పిల్లలతో చిరుత సంచరిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు చెబుతున్నారు. అడవికి వెళ్లే సమయంలో జాగ్రత్తగా ఉండాలనీ, ఒంటరిగా అడవిలోకి వెళ్లవద్దనీ వారు సూచిస్తున్నారు. చిరుత దాడిలో గొర్రె మృతి చెందగా, యజమానికి పరిహారం ఇప్పించాలని అధికారులను వేడుకుంటున్నాడు. ఒక్కసారి రెండు చోట్ల చిరుతపులి కనిపించడంతో స్థానికులు భయందోళనలకు గురిఅవుతున్నారు.

# పైసా కూడా తగ్గేది లేదు... డబ్బులు వాపసు చేయాలి

- పని చేసిన వేతనాలు కూడా చెల్లించాలి
- దళారులకు ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల డిమాండ్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** నయా పైసా కూడా తగ్గేది లేదని, అలాగే పని చేసిన వేతనాలు కూడా చెల్లించాలని, ఎంత తీసుకుంటే అన్ని డబ్బులు వాపస్ చెల్లించాలని ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులు డిమాండ్ చేస్తున్నారు. ఇంతకాలం ఎవరు ఎన్ని వాయిదాలు వేసిన ఓపికతో ఉన్నామని, ఇక తమ డిమాండ్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రాథమికంగా నిర్ణయం తీసుకున్నట్లు బాధితులు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. తమ నుంచో ఒక్కొక్కరి నుంచి కనీసం 5లక్షల రూపాయలకు తక్కువ గాకుండా ఉద్యోగాల కోసం అక్రమంగా వసూలు చేసి మోసం చేసిన డబ్బులు వాపస్ చెల్లించాలని, వారిని ఎంత వినమ్రంగా కోరినప్పటికీ సహజమైన తమ కోరికను డబ్బులు తీసుకున్న దళారులు పెడ చెవిన పెట్టుతున్నారని బాధితులు వాపోతున్నారు. ఎన్ని వాయిదాలు వేసిన ఎంత కాలయాపన చేసిన ఒక్క నయాపైసా తగ్గకుండా మేము వసూలు చేస్తాము వారు కూడా చెల్లించాల్సి వస్తుందని వారు అంటున్నారు. తాము ఎంత చెల్లిస్తే అంత మొత్తం ఒకేసారి చెల్లించాలని బాధితులు అంటున్నారు. తమ డబ్బులతోపాటు చాలా మంది కార్మికులకు వేతనాలు కూడా చెల్లించకుండా ఎగవేస్తున్నారని వారు తెలిపారు. నెలల తరబడి పని చేయించుకొని నెల జీతాలు ఇవ్వడంలో ఎగబెట్టే ఎత్తుగడలు వేయడం సబబు కాదని వారు పేర్కొన్నారు. ఉద్యోగాల కోసం అప్పులు చేసి పెద్ద ఎత్తున నష్టపోయిన మాలాంటి వారికి వెంటనే జీతాలు, బకాయి ఉన్న వారికి వెంటనే జీతాలు కూడా చెల్లించాలని వారు అన్నారు. ఉద్యోగం కోసం అప్పులు చేసి అప్పుల పాలు కావడంతోపాటు కనీస స్థాయిలో వడ్డీలు చెల్లించాలని తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేసిన దళారులు దర్జాగా ఉన్నారని, అవసరమైన సమయంలో ఇక వారి పేర్లు బట్టబయలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు. ఇంత వరకు అతి మర్యాదలతో ఉన్నామని, ఇక ఈ 2023వ సంవత్సరం నుంచి కొత్త తరమాలో ఆందోళనలు చేస్తామని, ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులు దళారులకు వార్నింగ్ ఇవ్వకనే గట్టిగా వార్నింగ్ ఇస్తున్నారు. ఏది ఏమైనా ఇకనైనా దళారులు నాటకాలు బంద్ పెట్టి వీలైనంత తొందరగా కార్మికుల వద్ద అక్రమంగా వసూలు చేసిన డబ్బులు వాపస్ చేయాలని పలువురు భావిస్తున్నారు.

# విహారయాత్రలతో విద్యార్థుల్లో సృజనాత్మకత, విజ్ఞానం పెరుగుతుంది

- విద్యార్థుల్లో ఆధ్యాత్మిక భావన కలిగించే విధంగా యాత్ర
- కృష్ణవేణి టాలెంట్ స్కూల్

**రామగిరి, జనవరి01, ప్రభాతవార్త:** విజ్ఞాన విహారయాత్రలతో విద్యార్థుల్లో సృజనాత్మకత, విజ్ఞానం పెరుగుతుందని, అదే విధంగా పాఠ్యపుస్తకాల్లోని విషయాలను ప్రత్యేకంగా చూడటం వల్ల కలిగే అనుభూతులతో విద్యార్థులు అనేక ఉత్సహంతో చదువుపై దృష్టి పెడుతారని అందుకే ఈవిజ్ఞాన విహారయాత్రలని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్‌లు శనివారం అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే మంగళవారం రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంల్లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ (ప్రైయివేట్ పాఠశాల్లో) పదోవతరగతి చదువుతున్న విద్యార్థులను వారంరోజులపాటు విహార యాత్రలకు తీసుకెళ్ళారు. ఈక్రమంలో విహారయాత్రను ముగించుకొని క్షేమంగా పాఠశాలకు చేరుకున్నారు. ఈక్రమంలో విద్యార్థులతో కలిసి పాఠశాల కరస్పాండెంట్ తిరుపతి రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్‌లు మాట్లాడారు. భారతదేశం అధ్యాత్మికకు నెలవని, మానవ నిర్మితమైన ఆలయాలు, స్వయంభువుగా వెలిసినవని చెప్పుకునే విగ్రహలు అనేక కలిగి ఉన్నాయన్నారు. ఈప్రకృతిని మనిషి గెలిచాడు అని అనేక మంది అంటారు. కానీ నేటికి ప్రతి మనిషి తెలుసుకోలేని పురాతన ఆలయాలు, ఆలయాల్లో రహస్యాలు అనేకంగా ఉన్నాయన్నారు. అందులో కొన్నింటీని విద్యార్థులకు తెలియజేయాలనే ఈవిహారయాత్ర చేప్పట్టామని అన్నారు. ఈయాత్రలో విద్యార్థులకు ఆధ్యాత్మిక భావన కలిగించే విధంగా



పుణ్యక్షేత్రాలైన భద్రకాళి ఆలయంతో పాటు మల్లూరులోని లక్ష్మీనరసింహ ఆలయం, మేడారం, భద్రాద్రి ఆలయం, ద్వారకాతిరుమల(చిన్న తిరుమల), అన్నవరం, సింహాచలం, తదితర ఆలయాలను దర్శించి పుణ్యక్షేత్రాల గొప్పతనంను వివిధ ఆలయాల్లో ఉన్న శిల్పాల కట్టడాలు, వాటి చరిత్రలోని అంశాలను వివరింస్తూ విద్యార్థుల్లో సృజనాత్మకతను కలిగించామని అన్నారు. అదే విధంగా విద్యార్థుల్లో ఆహ్లాదభరితమైనా ఉత్సహం కలింగే విధంగా వైజాగ్ బీచ్, అరకులోయలు, బుర్ర కేవ్స్, పద్మాపురం బొటానిక్ గార్డెన్, తదితర పందర్శించిపజేసి విద్యార్థుల్లో ఉత్సహం కల్పిచామని అన్నారు. ఈసందర్భంగా పాఠ్యపుస్తకాల్లోని విషయాలను విద్యార్థులు ప్రత్యేకంగా చూడటం వల్ల కలిగే అనుభూతులతో విద్యార్థులు అనేక ఉత్సహంతో చదవుపై దృషి పెడుతారని వారు అన్నారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్లు శ్రీధర్ బాబు, అనిల్‌కుమార్, రంజిత్‌రెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులున్నారు.

# మంత్రి కుటుంబాన్ని పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,ఐటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ మామ పాకాల హరనాథ్‌రావు ఇటీవల మరణించగా వారి కుమారులు రాజు,శైలేంధర్,కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట రమేస్‌రావు,కిరణ్‌రావు,తదితరులు ఉన్నారు.



# నూతన సంవత్సర వేడుకలతో భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



**చందుర్తి, ప్రభాతవార్త:** నూతన సంవత్సరానికి పురస్కరించుకొని చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ప్రహల్లాద పర్వతంపై వెలిసిన శ్రీ లక్ష్మివెంకటేశ్వర స్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. అలాగే మల్యాల శ్రీ వెంకటేశ్వర స్వామి ఎన్గల్శివాలయం, మూడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం, చందుర్తి సాయి బాబా ఆలయం, లింగంపేట సీతా రామాలయం భక్తులతో కిటకిటలాడాయి. నూతన సంవత్సరం ధనుర్మాస ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో బండపల్లి ఆలయంలో పెద్ద ఎత్తున భక్తులు స్వామివారికి పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంత చార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామస్తులే కాకుండా చుట్టూ పక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. నూతన సంవత్సర వేడుకలతో ఆలయంలో భక్తులతో కిటకిటలాడింది. అలాగే మండలంలో ఎన్గల్ శివాలయం, మూడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం, చందుర్తి సాయి బాబా ఆలయం, మల్యాల వెంకటేశ్వర స్వామి ఆలయం, లింగంపేట సీతారామచంద్ర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడాయి.

# రాములోరిని దర్శించుకున్న మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్



**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా మాజి ఎంపి పొన్నం ప్రభాకర్ అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామిని ఆదివారం దర్శించుకొని పూజలు చేసి మొక్కులు చెల్లించుకొని ఈ నూతన సంవత్సరంలో ప్రజలు బాగుండాలని స్వామివారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కవంపల్లి సత్యనారాయణ, పిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి, కనుమల్ల రామకృష్ణ, బొమ్మ శ్రీనివాస్, గూడెపు ఓదెలు, రామారావు, రామకృష్ణ, మహేష్, సంపత్, వంశీ, మదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని ఆవాస్ యోజన ఇండ్లు

- ముంపు ప్రాంతాల బాధితులకు మళ్లిస్తోంది
- రాష్ట్ర ప్రభుత్వ తీరుతో అవసరమైన వారికి ఇల్లు మంజూరు చేయలేని పరిస్థితి నెలకొంది
- బాధిత కుటుంబానికి తక్షణమే ఇల్లు మంజూరు చేయాలి
- రూ.10 వేల ఆర్థిక సాయం అందజేత

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రమాదవశాత్తు ఇల్లు కాలిపోయిన కుటుంబానికి తక్షణమే ఇల్లు మంజూరు చేయాలని,పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు.జగిత్యాల రూరల్ మండలం అంబారిపేట్ గ్రామంలో రౌరుపుల లక్ష్మణ్,ప్రమీలకు చెందిన ఇల్లు కరెంట్ షాట్ సర్క్యూట్‌తో శనివారం కాలిపోయింది.కాగా వారి కుటుంబాన్ని పరామర్శించి,10 వేల రూపాయల ఆర్థిక సాయం అందించి,ప్రమాద సంఘటనపై ఆరా తీసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద మంజూరు చేస్తున్న ఇళ్లను రాష్ట్ర ప్రభుత్వం మళ్లీస్తోందన్నారు.ముంపు ప్రాంతాల బాదితులకు ఇండ్లు మళ్లిస్తుండటంతో అవసరమైన వారికి ఇండ్లు మంజూరు చేయలేని పరిస్థితి నెలకొందన్నారు.బాధిత కుటుంబానికి ఇల్లు మంజూరు చేయాలని,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆర్డీవో మాదురితో ఫోన్లో మాట్లాడారు.జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఇల్లు మంజూరు చేయించేందుకు తన వంతు కృషి చేస్తానని బాధిత కుటుంబానికి ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు.బాధిత కుటుంబం తాత్కాలిక షెల్టర్ ఏర్పాటు చేసుకునేందుకు అవసరమైన సాయం అందిస్తామని హామీ ఇచ్చారు.



# నా కులం నా బలం అంతా నియోజకవర్గం ప్రజలే

**- మహిళా సాధికారిత కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం**

**- ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు**

మంథని - ప్రభాతవార్త

కుల బలం నాకు నియోజకవర్గంలోని ప్రజల నాపైన చూపే ప్రేమాభిమానాలే నాకు కొండంత బలమని వారి అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడుతానని ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం మంథని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళలతో కలసి ఆయన న్యూఇయర్ కేక్‌ను కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ కుటుంబానికి మంథని నియోజకవర్గం లోని మహిళలు ఎల్లప్పుడు అండగా ఉంటారని అలాంటి వారికోసం తాము ముందుండి పనిచేస్తామన్నారు. అదేవిధంగా మహిళా సాధికారిత కేవలం కాంగ్రెస్ పార్టీద్వారనే సాధ్యమవుతుందన్నారు. మహిళలకు విలువలు ఇవ్వని వారు మహిళా సాధికారిత అంటే ప్రజలు నమ్మరన్నారు. కొత్త సంవత్సరంలో అందరు సంతోషంగా ఉండాలని తలపెట్టిన అన్ని కార్యక్రమాలు విజయవంతం




కావాలన్నారు. నియోజకవర్గంలోని రైతులు కొత్త సంవత్సరంలో ఎటువంటి కష్టాలు లేకుండా సంతోషంగా ఉండాలన్నారు. మంథని నియోజక వర్గం లోని రైతులకు రెండుపంటలు సాగుకు నీటిని అందించే విధంగా గోదావరినదిపైన లిఫ్టులు ఏర్పాటు చేయాలని తాను ప్రభుత్వం దృష్టికి ఎన్నిసార్లు తీసుకుపోయినను పట్టించుకోవటం లేదని ఆయన అన్నారు. ఈ సంవత్సరం చివరికల్లా జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వచ్చే విధంగా తీర్పు ఇవ్వనున్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మంథని నియోజకవర్గంలోని పెండింగ్ పనులు అన్ని పూర్తి చేస్తామన్నారు. మంథని నియోజకవర్గం ప్రజలు ప్రశాంత వాతావర్ణన్ని కోరుకుంటున్నారని కాని కొంతమంది రాయల సీమ ఫ్యాక్షన్ రాజకీయలను కోరుకుంటున్నారని ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఆయన అన్నారు. అనంతరం మంథని డివిజన్‌లోని పలు మడలాలకు చెందిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన లబ్దిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్, కిసాన్‌సెల్ రాష్ట్ర నాయకుడు శశిభూషణ్ కాచే, కౌన్సిలర్లు పెంద్రు రమసురేశ్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, రావికంటి సతీష్, మాజీ జడ్పీటీసీ మూల సరోజన, కాంగ్రెస్ నాయకులు ఆజీంఖాన్, జంజర్ల శేఖర్, మంథని సత్యం, ఎరుకల ప్రవీణ్, మద్దెల రాజయ్య, గోటికార్ కిషన్, భండారి ప్రసాద్, అక్కపాక సది, రామగిరి మండల అద్యక్షుడు తోట చంద్రయ్య, ముత్తారం అధ్యక్షుడు రాముర్తి, జిల్లా సోషల్‌మీడియా ఇంచార్జ్ అరెల్లి కిరణ్‌గౌడ్, కుడుదుల వెంకన్న, ఇందారం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కఠోర సాధనతో పోలీసు ఉద్యోగం సాధించాలి

**- ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**

మంథని - ప్రభాతవార్త

గత కొద్ది నెలల నుండి కఠోర సాధన చేసి పోలీసు కానిస్టేబుల్, ఎస్సై ప్రలిమినరి పరీక్షల్లో విజయం సాధించి అదేవిదంగా ఈవెంట్లలో సక్సెస్ అయిన విధ్యార్థులు త్వరలో జరుగబోయే మేయిన్స్‌లో మరింత పట్టుదలతో చదివి పోలీసు ఉదో ్యగం సాధించాలని మంథని ఎమ్మెలే ్య శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పోలీసు కానిస్టేబుల్స్, ఎస్సై మేయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులు ఎమ్మెల్యేను కలసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపికైన అభ్యర్థులు మాట్లాడుతూ తాము మన ఊరు మన కోచింగ్ ద్వార హైదరాబాద్ స్థాయిలో తమకు మంచి ఫాకల్టీల ద్వార కోచింగ్ ఇప్పించటంతో పాటు ఈవెంట్లలో శిక్షకులతో తమకు శిక్షణ ఇప్పించిన ఎమ్మెలే ్య శ్రీదర్‌బాబుకు తాము రుణపడిఉంటామని వారు అన్నారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలోని విద్యార్థులు ఉన్నత చదువులు చదవటానికి అవసరమైన సహాయం తాను చేస్తానని అదే విధంగా మంథని నియోజక వర్గంలో అనేక విద్యాసంస్థలు ఏర్పాటు చేసిన ఘనత తమకే దక్కుతుందన్నారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు హైదరాబాద్‌కె వెళ్ళి కోచింగ్ తీసుకోవటం చాలా కష్టంతో కూడుకున్నదని అందుచేత మంథని ప్రాంత విద్యార్థుల కోసం మంథనిలో, కాటారం లో కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. కోచింగ సెంటర్లలో శిక్షణ పొందిన వారికి ఉచిత భోజనంతో పాటు స్టడీమెటీరియల్స్‌ను అందించటం జరిగింద న్నారు. ప్రస్తుతం మంథని కోచింగ్ సెంటర్ ద్వార 130 మంది విద్యార్థులు ప్రిలిమినరి, ఈవెంట్లలో విజయం సాధజంచిన మేయిన్స్‌కు ఎంపికైనారని ఆయన అన్నారు. విద్యార్థులు ఇదేస్ఫూర్తితో మేయిన్స్ రాసి పోలీసు ఉదో ్యగాలు సాధించాలన్నారు. అదేవిదంగా ఉన్నత చదువులు చదివిన వారికి ప్రభుత్వ ఉదో ్యగం సాధించలేని వారికి తమ వంతుగా ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు కలి ్పంచే విధంగా ఆలోచన చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్



కాంగ్రెస్ అద్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్, కిసాన్‌సెల్ రాష్ట్ర నాయకుడు శశిభూషణ్ కాచే, కౌన్సిలర్లు పెంద్రు రమసురేశ్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, రావికంటి సతీష్, మాజీ జడ్పీటీసీ మూల సరోజన, కాంగ్రెస్ నాయకులు ఆజీంఖాన్, జంజర్ల శేఖర్, మంథని సత్యం, ఎరుకల ప్రవీణ్, మద్దెల రాజయ్య, గోటికార్ కిషన్, భండారి ప్రసాద్, అక్కపాక సది, రామగిరి మండల అద్యక్షుడు తోట చంద్రయ్య, ముత్తారం అధ్యక్షుడు రాముర్తి, జిల్లా సోషల్‌మీడియా ఇంచార్జ్ అరెల్లి కిరణ్‌గౌడ్, కుడుదుల వెంకన్న, ఇందారం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని అభినందించిన పత్తిపాక దంపతులు

వెల్గటూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రానికి చెందిన పబ్బ వసంత కరీంనగర్‌లోని ఉమెన్స్ డిగ్రీ కాలేజిలో ప్రథమ సంవత్సరం చదువుతూ జాతీయస్థాయి క్రాస్ కంట్రీ పరుగు పందెం పోటీలకు ఎంపికైన సందర్భంగా ఆదివారం వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ ఆయన సతీమణి రేఖ ఇరువురు దంపతులు విద్యార్థిని పబ్బ వసంతను అభినందించారు.ఈ సందర్భంగా ఎఎంసి చైర్మన్ పత్తిపాక వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్దులు చదువుతో పాటు వారి అభిరుచిని బట్టి వివిధ క్రీడ పోటీల్లో పాల్గొనాలని ఆయన అన్నారు.విద్యార్థిని వసంత గత సంవత్సర డిసెంబర్‌లో మహబూబాద్‌లో జరిగిన రాష్ట్ర కంట్రీ పోటీలో అత్యుత్తమ ప్రతిభను కనబర్చి ఆరు కిలోమీటర్ల అండర్ 20 తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపిక జరిగిందన్నారు.ఈనెల 7న హర్యానాలో జరిగే జాతీయ స్థాయి క్రాస్ పోటీలో పాల్గొననున్నట్లు విద్యార్థిని వసంత ప్రయాణ ఖర్చులను 3 వేల రూపాయలను అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బొకేలు,శాలువాలు,ప్లెక్సీలకు బదులు పాఠశాల విద్యార్థులకు సహాయం చేయాలన్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు ఈ అభినందన కార్యక్రమం చేపట్టినట్లు ఎఎంసి చైర్మన్ తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్,జిల్లా కలెక్టర్ జి.రవికి ఉమ్మడి మండల ప్రజల పక్షాన ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మారం జలేంధర్‌రెడ్డి,కోచ్ బైకని కొమురయ్య,సీనియర్ క్రీడాకారులు మారపల్లి కృష్ణారెడ్డి,శ్రీనివాసరెడ్డి,గుండా జగదీశ్వర్,బి.సంతోష్,పాల్గొన్నారు.

## బహుజన కళా మహోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రసమయి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



ఉత్తర అమెరికా తెలుగు సంఘం, తానా ఫౌండేషన్, తానా చైతన్య స్రవంతి ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబా ద్‌లోని రవీంద్ర భారతితో నిర్వహించిన బహుజన కళా మహోత్స వాలకు ముఖ్య అతిధిగా ప్రజా గాయకుడు, రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరై ప్రసంగించారు.

# కొత్త సంవత్సరంలో ఆశలతో రామగుండం రాజకీయం

**- పోటీ లేదన్న ధీమాలో అధికార పార్టీ**

**- విజయమే టార్గెట్ - ఉభయ పార్టీలు**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రాజకీయాలకు ఇది అత్యంత కీలకమైన సంవత్సరం. 2023 మొత్తం నాయకులకు పెద్ద టెన్షన్ పెట్టేందుకు ఉపయోగపడుతుంది. ఈ సంవత్సరం చివరి వరకు రామగుండం ఎమ్మెల్యేను కొత్తగా ఎన్నుకుంటారు. ఈ సారి జరిగే సాధారణ ఎన్నికలలో నాయకుల తలరాతలు మారే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం రామగుండం నుంచి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికైన కోరుకంటి చందర్ వెంటనే కారు ఎక్కారు. ఆ తర్వాత పెద్దపల్లి జిల్లా టిఆర్ఎస్ - బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా ఎంపికై తిరుగు లేని రాజకీయాలు చేస్తున్నారు. పార్టీ టికెట్ వస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే స్థానికంగా జరుగుతున్న పరిణామాలు మాత్రం మరో ఇద్దరు నాయకులు బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఆశిస్తున్నారు. టికెట్ ఆశిస్తున్న టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, తెలంగాణ ఉద్యమ నాయకుడు సీనియర్ బిఆర్ఎస్ నాయకుడిగా పేరున్న కార్పొరేటర్ పాతపల్లి ఎల్లయ్య యాదవ్ వీరిద్దరిలోనూ రోజు రోజుకు అధిష్టానం వద్ద బలం



పెరుగుతుందని చెప్పుకుంటున్నారు. ఎమ్మెల్యే మాత్రం తాను గెలుపొందాక ఈ ప్రాంతంలో ఒక మెడికల్ కాలేజీ సాధించానని, త్వరలోనే రామగుండంకు ఒక రిజిస్ట్రేషన్ కార్యాలయం మంజూరు చేయిస్తానని ప్రచారం చేస్తున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ టికెట్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ తనకే ఈసారి కూడా ఇవ్వడానికి పార్టీ సంసిద్ధతను వ్యక్తం చేసిందని అంటున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ తరుపున మరో ఐఎన్‌టియుసి నాయకులు బి.జనక్ ప్రసాద్ పోటీ



పడుతున్నారు. అయితే మొదటి నుంచి పార్టీ నాయకత్వంలో ఉంటున్న రాజ్‌ఠాకూర్ నాయకత్వంలో ఇక్కడ పార్టీ పని చేస్తుంది. గతంలో 2014వ సంవత్సరంలో ఇదే సోమారపు సత్యనారాయణతో పోటీ చేసి నువ్వానేనా అన్నట్లుగా ఇద్దరి మధ్య పోటీ జరిగింది. ఆ సందర్భంలో సోమారపు సత్యనారాయణ స్వల్ప మెజారిటీతో గెలుపొందారు. ఆ తరువాత 2018లో జరిగిన ఎన్నికలలో కౌశిక హరి పోటీకి దిగలేదు. ఈసారి తప్పకుండా పోటీ పడాలని గట్టి నిర్ణయంతో ఉన్నారు. అందుకు వీరిద్దరూ భాజాపా టికెట్ కోసం పోటా పోటీ జరుగుతుంది. ఇక సోమారపు సత్యనారాయణ కూడా భాజాపా నుంచి మాత్రమే పోటీలో ఉంటానని స్పష్టత ఇవ్వడం లేదని అధికార టిఆర్ఎస్ - బిఆర్ఎస్ పార్టీ నుంచి సోమారపు సత్యనారాయణకు పిలుపు వచ్చిందని ఈ ప్రాంతంలో ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఆయన కొంత వరకు డైలమాలో ఉన్నారన్న ప్రచారం జరుగుతుంది. ఏది ఏమైనా ఈ 2023లో అసెంబ్లీ ఎన్నికలు జరగడం ఖాయం. ఏప్రిల్ తరువాత ఎన్నికలు జరుగుతాయని రాజకీయ వర్గాలలో చర్చ జరుగుతుంది. ఈ నేపథ్యంలో అన్ని పార్టీల నాయకులు మాత్రం ఎన్నికల కోసం అన్ని రకాల సిద్ధం అవుతున్నారు. సంచలనాలకు నిలయమైన రామగుండంలో ఏదైనా జరగవచ్చని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# అబిద్ సేవలు మరువలేనివి

## జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

*జగిత్యాల,ప్రభాతవార్త :*

ఉర్దూ పత్రిక రంగంలో అబిద్ చేసిన సేవలు మరువలేనివని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలోని డైమాండ్ గెస్ట్ హౌస్‌లో ఆదివారం తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన సహారా ఉర్దూ స్టాఫ్ రిపోర్టర్ అబిద్ సంతాప సభ నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఉర్దూ పత్రిక రంగంలో అబిద్ గత ఎన్నో సంవత్సరాల నుండి సేవలందించారని పాత్రికేయుడిగా ప్రజా సమస్యలు వెలికితీస్తూ వారి సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేశారని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ



తన వృత్తిలో అనేక కథనాలు రాసి వాటి పరిష్కారానికి కృషి చేశారని అతని సేవలు ఎప్పటికి మరువలేనివని కొనియాడారు.తన కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.అనంతరం పలువురు మాట్లాడుతూ అభివృద్ధి పత్రికరంగంలో సేవలు అందించడమే కాకుండా ఎవరికైనా సమస్యలు ఉండి తన దృష్టికి వచ్చినప్పుడు ప్రజాప్రతినిధుల వద్దకు తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేశాడని ఇతరుల సమస్యలు తన సమస్యగానే భావించి ఎంతోమందికి సహాయ సహకారాలు అందించారని తన సేవలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముజాహిద్ ఆదిల్, మైనార్టీ నాయకులు రియాజ్ మామ సిరాజ్‌ఉద్దీన్ మన్సూర్ సోయా బుల్ హక్కు, మీరు ఖాజీమాలి, హిమాముద్దీన్, ఉమేర్, ఏఎంసి వైస్ చైర్మన్ మహమ్మద్ ఆసిఫ్ మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం బాల శంకర్ రాజ్‌కుమార్,సీనియర్ పాత్రికేయులు ఎల్లాల రాజేందర్‌రెడ్డి,బండ స్వామి ఇర్ఫాన్ ఫజల్ జహీర్ తదితరులు పాల్గొన్నారు.

## పెంబిలో ఘనంగా శౌర్యాదివస్

*పెంబి,ప్రభాతవార్త :*



పెంబి మండల కేంద్రంలో ఆదివారం శౌర్యాదివస్ సందర్భంగా మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గోదూరి బద్దయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద క్యాండిల్ వెలిగించి సహస వీరులకు నివాళ్లు అర్పించారు. 500 మంది మహార్ సహస వీరులు పివ్వరాజు సైన్యము 28 వేల మందిని ఊచకోత కోసిన రోజు సందర్భంగా వారికి నివాళ్లు అర్పించి వారి పోరాటాన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి మల్లపల్లి స్వామి, బోరె రమేష్, లింగన్న, ఉపేందర్, నర్సయ్య, రాజ్‌కుమార్, నర్సయ్య పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం కార్యవర్గం ఎన్నిక

*పెంబి,ప్రభాతవార్త :*



పెంబి మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని గౌరవ అధ్యక్షులు పుప్పాల రాజన్న ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పుప్పాల మల్లేష్, ఉపాధ్యక్షులుగా కన్నె మల్లేష్, కార్యదర్శిగా పుప్పాల శంకర్, కోశాధికారిగా ఐదు విజేందర్, సహకార్యదర్శిగా బైరి నరేష్, సలహా సభ్యులుగా నర్సయ్య, గాండ్ల శంకర్, బాపయ్య,రాజన్న, రమేష్‌లను ఎన్నుకున్నారు.

## జిల్లాలో 30 పోలీస్ యాక్ట్

*ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :*

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతతను పెంపొందించేందుకు జిల్లా అంతటా 31 డిసెంబర్ నుండి 31 జనవరి వరకు 30 పోలీస్ యాక్టు అమలులో ఉంటుందని జిల్లా ఎస్పి కె.సురేష్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 30 యాక్ట్ 1861 అములో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజన్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుండి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు, ధర్నాలు జరుపరాదన్నారు. ఈ చట్టాన్ని ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్‌యాక్ట్ కింద శిక్షార్హులు అవుతారని ఎస్పి పేర్కొన్నారు.

## క్రీడాకారులకు ఆట వస్తువులు పంపిణీ

*బీర్‌పూర్,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని రేకులపల్లి గ్రామంలో క్రీడాకారులకు ఆట వస్తువుల పంపిణీ ఆదివారం చేశారు.గతంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ క్రీడాకారులకు క్రికెట్ కిట్లు,ఇతర క్రీడా వస్తువులు ఇస్తానని హామీ ఇవ్వగా ఆదివారం ఎమ్మెల్యే ఆదేశానుసారం గ్రామ సర్పంచ్ ఎలగందుల లక్ష్మిఅశోక్,ఉప సర్పంచ్ కసారపు రమేష్‌ల ఆధ్వర్యంలో రేకులపల్లి గ్రామ బిఆర్ఎస్ యువ నాయకుడు ఎలగందుల అనిల్‌కుమార్ చేతుల మీదుగా క్రీడాకారులకు ఆదుకోవడానికి అవసరమగు క్రీడా సామాగ్రిని అందజేశారు.అనంతరం మిఠాయిలు పంచుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు ఒకరికొకరు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,సర్పంచ్,ఉపసర్పంచ్,గ్రామ సభ్యులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## కుల సంఘం ఐక్యతతో ఉంటేనే ప్రజల అభివృద్ధి సాధ్యం

### ... ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

*కాగజ్‌నగర్,ప్రభాతవార్త :*

కుల సంఘం ఐక్యత ఉంటేనే ప్రజల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే



కోనేరు కోనప్ప అన్నారు. ఆదివారం పట్టణంలోని మున్నూరు కాపు సంఘం భవనంలో నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్సీ దండె విఠల్‌తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల సంఘం ఐక్యతగా ఉంటేనే కులంలో ఉండే ప్రజలంతా అభివృద్ధి చెందుతారని , పేద కుటుంబాలకు సాయం చేసి మరింత ముందుకెళ్లాలని, కుల సంఘం అభివృద్ధికి, కుల సంఘం భవన నిర్మాణానికి అండగా ఉంటామన్నారు. ఎమ్మెల్సీ నిధుల నుండి రూ. 5 లక్షలు, ఎమ్మెల్యే నిధుల నుండి 10 లక్షలు కాపు సంఘ భవన అభివృద్ధికి, అదనపు గదుల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అంతకు ముందు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు కాపు సంఘం సభ్యులు స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ నియోజకవర్గంలోని కుల పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఐరిస్ లో ఘనంగా పరివర్తన్ ఉత్సవాలు

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

కరీంనగర్ కార్పొరేషన్ 8వ డివిజన్ పరిధిలోని అల్గునూర్‌లోని ఐరిస్ కళాశాలలో నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం పరివర్తన్ పేరుతో ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పారమిత, ఐరిస్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ఐరిస్ కళాశాలలో విద్యార్థులకు అత్యుత్తమ విద్యతో పాటు ప్రతి విద్యార్థితో దాగున్న ప్రతిభను వెలికితీస్తున్నామన్నారు. నేటి ప్రపంచంతో పోటీ పడగల విద్యార్థులను తయారు చేయడం ఐరిస్ ప్రత్యేకత అని తెలిపారు. ఉత్సవాలలో భాగంగా విద్యార్థులు చేసిన నృత్యాలు, ఆలపించిన గీతాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ విజయ్, అనుకర్ రావు, ప్రసూన, వినోద్ రావు, వియయం ప్రసాద్, హనుమంత రావు, ప్రధానోపాధ్యాయులు శ్రీకర్, సంజయ్ భట్టాచార్జీ, ఆనంద్ కమలాకర్, కో ఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## శివ గాయత్రి అనాథ వృద్ధ ఆశ్రమంలో పండ్ల పంపిణీ

### ఆశ్రమ నిర్వాహకులు సూరజ్ శివ శంకర్‌కు సన్మానం

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా కేంద్రంలోని గుట్ట రాజేశ్వర స్వామి ఆలయం ముందు గల శివ గాయత్రి అనాథ వృద్ధ ఆశ్రమంలో సామాజిక సేవకులు డాక్టర్ ఆకుల నాగరాజు,సీనియర్ పాత్రికేయుడు దూడం శ్రీశైలంలు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆదివారం ఉదయం అనాథ వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.అలాగే అనాథ వృద్ధుల కోసం పరితపించే శివ శంకర్ సేవా భావాలు అనాథ వృద్ధుల కోసం చేస్తున్న సేవలు కొనియాడుతూ శివ శంకర్‌ను శాలువాతో నాగరాజు,శ్రీశైలంలు సాదరంగా సన్మానించారు.అనాథ వృద్ధుల కోసం శివశంకర్ చేస్తున్న సేవలు అభినందనీయమని ఆయనకు పట్టణంలోని ప్రముఖుల సేవలు అందడమే కాకుండా పట్టణంలోని ప్రముఖ డాక్టర్లు,లాయర్లు,రియల్ ఎస్టేట్ వ్యాపారులు,వ్యాపారవేత్తలు,అనాథ ఆశ్రమం అభివృద్ధికి సహకారాలు అందించాలని నాగరాజు,శ్రీశైలంలు విజ్ఞప్తి చేశారు.

## ప్రజలందరూ సుఖసంతోషాలతో గడపాలి

### ఎమ్మెల్యేకోనేరు కోనప్ప, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు

*కాగజ్‌నగర్,ప్రభాతవార్త :*



సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నూతన సంవత్సరం పురస్కరించుకుని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా, నియోజకవర్గ ప్రజలందరికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో కాగజ్‌నగర్ డీఎస్పి కరుణాకర్, సీఐ రవీందర్‌తో పాటు నియోజకవర్గంలోని ఎస్ఐలు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, ఉపాధ్యాయులు, అటవీశాఖ అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగస్తులు, మైనార్టీ వెల్ఫేర్ అధికారులు, ప్రముఖ వ్యాపారస్తులు, జిల్లాలోని రాజకీయ పార్టీ నాయకులు, సోషల్ మీడియా యువ సైనికులు, నాయకులు, కార్యకర్తలు వేరు వేరుగా కలిసి ఎమ్మెల్యే కోనేరు కోనప్పతో పాటు జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావుకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంను పురస్కరించుకుని ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

## వినూత్నంగా నూతన సంవత్సర వేడుకలు

### -- పేద ప్రజల మధ్య సంబరాలు చేసి భోజనాలు పెట్టిన డైమండ్స్ కిట్టి నిర్వాహకులు

జమ్మికుంట, ప్రభాత వార్త:

నూతన సంవత్సరం సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని కొత్తపల్లిలో గుడిసెలను వేసుకుని జీవిస్తున్న సంచార జాతుల కుటుంబాల వద్దకు వెళ్ళి వారి చేత కేక్ కట్ చేపించి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించిన డైమండ్స్ కిట్టి సభ్యులు, నూతన సంవత్సరంలో ఎవరైనా తమ తమ ఇండ్లలో లేదా మాల్స్లో సెలబ్రేషన్స్ ఎంజాయ్ చేయడం కనబడుతుంది. కానీ పట్టణానికి చెందిన డైమాండ్స్ కిట్టి నిర్వాహకులు మాత్రం అలాంటి ఉత్సవాలకు దూరంగా ఉండి విన్నూతంగా మురికి వాడలో నివసిస్తున్న పేద ప్రజల వద్దకు వెళ్ళి వారితో సరదాగా కాసేపు గడిపి వారి పిల్లల చేత కేక్ కట్ చేపించి ఎంజాయ్ చేశారు. అనంతరం వారికి పసందైన భోజనాన్ని అందించారు. ఈ సందర్భంగా డైమండ్స్ కిట్టి సభ్యులు మాట్లాడుతూ... నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని అందరూ వారి వారి స్థాయికి తగ్గట్లుగా సెలబ్రేషన్స్ ప్రోగ్రామ్స్ చేసుకు ఒటారని కానీ ఇలాంటి వారు ఎలాంటి ఆదరణకు నోచుకోక సంబరాలకు దూరంగా ఉండడం మమ్మల్నీ కలిచివేసిందని, దానిని దృష్టిలో పెట్టుకుని మా సభ్యులందరం కలిసి వారి కళ్ళల్లో ఆనందం చూడాలనే సంకల్పంతో వారితో కలిసి కొత్త సంవత్సరం రోజున వారితో కేక్ కట్ చేపించి వారితో కలిసి భోజనాలు చేసి ఆనందంగా గడిపినట్లు వారు తెలిపారు. ఆనందమంటే మనం పొందడం కాదు మన కళ్ల ముందు ఇలాంటి వారు ఆనందంగా ఉన్నప్పుడే నిజమైన ఆనందమని వారన్నారు. ఈ కార్యక్రమంలో మురికి పూర్ణిమ, సిహెచ్ గిరిజర్, యాంసాని లత, గౌరిశెట్టి సుజాత, కావ్య, మంజుల వాణి, అనిత, స్వామి, జ్యోతి, కవిత, నాగరాణి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు అండగా ఉంటా...

### దు:ఖంతో ఉన్నవాళ్ళ కన్నీళ్ళను తూడుస్తా

### -- జాతీయ కళారత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు)

జమ్మికుంట, ప్రభాత వార్త:

నిరుపేద ప్రజలకు అండగా ఉండి కష్టాల్లో ఉన్నవారికి తన వంతు సహాయం అందిస్తానని జాతీయ కళారత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) అన్నారు. ఇటీవల జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలోని మారుతి నగర్ కాలనీలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న కోటమ్మ అనే వృద్ధురాలు అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న జాతీయ కళారత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి బియ్యం ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత 30 సంవత్సరాలుగా ఖమ్మం జిల్లా నుండి జమ్మికుంటలకు వలస వచ్చిన వీరందరికి ఉండడానికి ఇండ్లు నేటి వరకు లేకపోవడంతో అద్దె ఇండ్లలో ఆయా ప్రాంతాలలో గుడారాలు వేసుకుని పాత ఇనుప సామాన్లు, పేపర్లు ఏరుకుంటూ తమ జీవనాన్ని కొనసాగిస్తూ కుటుంబాన్ని భారంగా పోషిస్తూ పుట్టడు దు:ఖములతో కన్నీరు మున్నీరుగా ఏడుస్తూ తమ బాధలను చెప్పుకున్నారు. స్థానిక మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, కమీషనర్ సమ్మయ్య, వార్డు కౌన్సిలర్ పొన్నగంటి శ్రీలత సంపత్‌లు చొరవ తీసుకుని వీరికి డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. వారిలో కొందరికి రేషన్ కార్డు, ఆధార్ కార్డు లేకపోవడంతో దిక్కుతోచని దయనీయమైన పరిస్థితులు ఉన్నామని తెలియజేయడంతో వెంటనే స్పందించిన జాతీయ కళా రత్న అవార్డు గ్రహీత ప్రభు తహశీల్దార్ కి ఫోన్ చేయగా వెంటనే స్పందించిన తహశీల్దార్ రాజేశ్వరి మారుతి నగర్ లో ఉంటున్న చోటుకు విచ్చేసి ప్రత్యక్షంగా పర్యవేక్షణ చేసి వారికి కావాల్సిన సలహాలు సూచనలు ఇస్తూ తమ పిల్లలని స్కూల్‌కి పంపిస్తూ గొప్పగా చదివించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన నాయకులు అంబాల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు




## అంజన్న సేవలో కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్

### -- 51 టెంకాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు

మల్యాల, ప్రభాత వార్త:

కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ ఆదివారం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయాన్ని సందర్శించి ఆలయంలో శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ ఇటీవల ప్రజా సమస్యలపై ప్రభుత్వ తీరును నిరసిస్తూ చేపట్టిన పాదయాత్ర విజయవంతం కావాలని కొండగట్టు అంజన్న సన్నిధీలో ముడుపు కట్టిన మల్యాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ చారి ఈ సందర్భంగా మాజీ ఎంపి ప్రభాకర్ ను ఆహ్వానించి ఆలయంలో 51 టెంకాయలు కొట్టి తన మొక్కును చెల్లించుకున్నాడు. ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జీ మేడిపల్లి సత్యం, మల్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి, మాజీ ఎంపిపి దారం ఆదిరెడ్డి, నాయకులు రాజిరెడ్డి, కొను లక్ష్మణ్, జలంధర్, ప్రసాద్, అంకం భాస్కర్ పాల్గొన్నారు.



## కొండగట్టు అంజన్న దర్శనానికి తరలివచ్చిన ప్రముఖులు

మల్యాల, ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దర్శనానికి నూతన సంవత్సరం రోజు వివిధ ప్రాంతాల నుండి ప్రముఖులు తరలి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జీ మేడిపల్లి సత్యం, సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్‌లు శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. అంతేకాకుండా వైయస్సార్ తెలంగాణ పార్టీ నాయకులు సత్యనారాయణ, గంగాధర్, సత్యరాజ్ వర్మ, సుమన్ రెడ్డి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అధినేత షర్మిల అధికారంలోకి రావాలని కోరుకుంటూ స్వామివారి సన్నిధీలో ముడుపులు కట్టారు. ఇదిలా ఉండగా రంగారెడ్డి జిల్లా జడ్జీ శ్రీనివాస చారి తన కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ స్వామివారిని తీర్థప్రసాదాలు అందించి సత్కరించారు.



## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.... జమ్మికుంట పట్టణ ప్రజలు ఈ సంవత్సరం సుఖ సంతోషాలతో ఆర్థికంగా ఎదగాలని పట్టణ ప్రజలు సంతోషంగా ఉండాలని దేవున్ని కోరారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్, పంజాల అనిల్ గౌడ్, మార్కా స్వరాజ్, ప్రేమ్ కుమార్, పాత రాజేష్ పాల్గొన్నారు.



## జోనల్ స్థాయి ఖేల్ కూద్‌లో జమ్మికుంట శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థుల ప్రతిభ

జమ్మికుంట, ప్రభాత వార్త:

తేది: 01.01.2023 ఆదివారం శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం జమ్మికుంటలో జోనల్ స్థాయి (కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల, సిద్ధిపేట జిల్లాల) ఖేల్‌కూద్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో శ్రీ సరస్వతి మందిర్ ఇంగ్లీష్ మీడియం జమ్మికుంట పాఠశాల విద్యార్థులు ప్రాథమిక విభాగంలో బాలికల కబడ్డీ జట్టు ప్రథమ, అలాగే వ్యక్తిగత స్పర్ధలలో ఆరాధ్య 400 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ లాంగ్ జంప్‌లో ద్వితీయ, శ్రీజ 200 మీటర్ల పరుగు పందెంలో తృతీయ బహుమతి పొందినట్లు పాఠశాల ప్రధానాచార్యులు గుడి కందుల సుదర్శన్ తెలిపారు. ఈ చిన్నారులను పాఠశాల సమితి సభ్యులు, ప్రబంధ కారిణి సభ్యులు ఆచార్యులు అభినందించారు.



## నేడు కొండగట్టులో భక్తులకు ఉత్తర ద్వార దర్శనం

మల్యాల, ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో వైకుంఠ ఉత్తర ద్వారా దర్శనం కల్పిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలతో పాటు ఉదయం 5.30 నుండి ఉత్తర ద్వారా దర్శనానికి భక్తులకు తగిన ఏర్పాట్లును చేసినట్లు ఆయన తెలిపారు.



# సింగరేణి సంస్థ భారత దేశానికే తలమానికం

**- వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని సాధిస్తాం**
**- శ్రీరాంపూర్ జియం బి.సంజీవ రెడ్డి**

నస్పూర్, ప్రభాతవార్త:



సింగరేణి సంస్థ భారత దేశానికే తలమానికమని, దేశంలోని ఎన్నో పరిశ్రమలకు సింగరేణి సంస్థ నాణ్యమైన బొగ్గును సరఫరా చేస్తుందని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి అన్నారు. ఆదివారం సింగరేణి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జియం మాట్లాడుతూ రాబోయే రోజుల్లో శ్రీరాంపూర్ ఏరియా నిర్ధేశిత ఉత్పత్తి లక్ష్యాన్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. శ్రీరాంపూర్ 7 భూగర్భ గనులు, 2 ఉపరితల గనులతో సింగరేణిలోనే పెద్ద ఏరియా అని, డిసెంబర్ నెలలో శ్రీరాంపూర్ ఏరియాలోని భూగర్భ, ఉపరితల గనులు 100 ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. సింగరేణిలో ప్రస్తుతం 300 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని, 500 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కురిసిన అధిక వర్షాల కారణంగా బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడిందన్నారు. ఉపరితల గనుల నుండి ఎక్కువ మొత్తంలో బొగ్గు వెలికితీయడం ద్వారా సంస్థ లాభాల బాటలో పయనిస్తుందని అన్నారు. సింగరేణి సంస్థకు మరో 100 సంవత్సరాల భవిష్యత్తు ఉందన్నారు. పోలీస్ ఉద్యోగ నియా మకాల్లో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన పలు వురు అభ్యర్థులు ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్ అర్హత సాధిం చడం హర్షణీ యమని అన్నారు. 2021 సంవత్స రానికిగాను శ్రీరాం పూర్ ఏరియాకు స్వచ్ఛత పక్వాడలో సింగరేణి వ్యాప్తంగా మొదటి బహు మతి వచ్చిందన్నారు. థర్మల్ విద్యుత్ ఉత్పత్తిలో జైపూర్ ఎస్‌టిపిపి అగ్రగామిగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జియం త్యాగరాజు, ఏరియా ఇంజనీర్ రమేష్ బాబు, ఏరియా అధికారుల సంఘం నాయకులు అబ్దుల్ ఖాదీర్, డిజియంలు గోవింద రాజు, చిరంజీవులు, శివరావు, చంద్రశేఖర్ రెడ్డి, డివి రావు, క్వాలిటీ మేనేజర్ వెంకటేశ్వర్ రెడ్డి డివైసిఎంఓ రమేష్ బాబు, సీనియర్ పిఓ కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

హాజీపూర్, ప్రభాతవార్త :



పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ అన్ని వర్గాల ప్రజలు న్యూఇయర్ వేడుకలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు నివాసంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మొగిలి శ్రీనివాస్‌తో పాటు మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, భారస నాయకులు ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ మందపల్లి స్వర్ణలత-శ్రీనివాస్ నివాసంలో వైస్ ఎంపీపీ బేతు రమాదేవితో కలిసి కేక్ కట్ చేసి మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొత్త సంవత్సరంలో సీఎం కేసీఆర్ నాయకత్వం దేశ ప్రజలకు మార్గదర్శకం కావాలని ఎంపీపీ మందపల్లి స్వర్ణలత-శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఈ కొత్త సంవత్సరం మండల ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే దివాకర్ రావు నాయకత్వంలో హాజీపూర్ మండలం మరింత అభివృద్ది చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు దొమ్మాటి బాపు, నాయకులు దొమ్మటి సత్తయ్య, లగిషెట్టి రాజయ్య, బేర పోచయ్య, గుండా హరీష్, అలిశెట్టి కోరి తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ ఆర్టీసీ డిపోలో ఆర్చరీ ఆవిష్కరణ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నూతనం సంవత్సరంను పురస్కరించుకుని ఆర్టీసీ డిపోలో ఆదివారం రోజు ఆర్చిని డిపో మేనేజర్ సాయన్న ఆవిష్కరించారు. 1932 సంవత్సరం నవంబర్ 5న ఈ డిపో ఏర్పాటు చేశారని, 16 డిపోలలో ఈ డిపో ఒకటని ఆయన తెలిపారు. 500 మంది ఉద్యోగులు, 140 బస్సులతో రోజుకు 25 లక్షల 3ఆదాయంతో రోజుకు 40 వేల మంది ప్రయాణీకులను తమ తమ గమ్యస్థానాలకు చేరవేస్తూ ప్రయాణీకుల ఆదరాభిమానాలు పొందుతూ దిన దినాభివృద్ధి చెందుతూ ప్రయాణీకుల సేవలో నిమగ్నమై ప్రయాణీకులకు చేరువై సురక్షితమైన సుఖవంతమైన ప్రయాణాన్ని అందిస్తూ 90 సంవత్సరాలు ముగించుకుని ప్రయాణీకులకు మరెన్నో సేవలు చేసేందుకు నిర్మల్ డిపో సిద్దంగా ఉందని ఆయన పేర్కొన్నారు. నిర్మల్ పట్టణ నడిబొడ్డున ఉన్న ఈడిపో ప్రజకుల, ప్రయాణీకులకు కనులవిందు చేసేలా ఈ ఆర్చిని ఏర్పాటుచేశామని మా సేవలు ఉపయోగించుకుని మమ్మల్ని ఆదరించి మా బస్సులోనే ప్రయాణించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ మేనేజర్లు ఐ.రాజశేఖర్, శ్రీకర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## చలనచిత్రం కళాకారుల సంఘం ఆధ్వర్యంలో నాన్‌వెజ్ పొట్లాల పంపిణీ

నిర్మల్, ప్రభాతవార్త :



నిర్మల్ చలనచిత్ర టీవీ కళాకారుల అసోసియేషన్ అధ్యక్షుడు అడిచెర్ల రాజు మొత్త సంవత్సరం మొదటి రోజున ప్రజలంతా దావతులు చేసుకుని సంతోషంగా ఉంటారు, కానీ చాయకులకు, మానసిక వికలాంగులకు అటువంటి అవకాశం లేనందున వారు కూడా ఈరోజు నాన్‌వెజ్ భోజనం తిని కొత్త సంవత్సరం సంబరాలు జరుపుకోవాలనే ఉద్దేశంతో మా అసోసియేషన్ తరపున ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. నిర్మల్‌లోని వివిధ ప్రదేశాలు తిరిగి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అడిచెర్ల రాజు, ఉపాధ్యక్షులు తిరుకోవెల రవి, ప్రధాన కార్యదర్శి కోటగిరి నర్సయ్య, క్యాషియర్ సామెర్ల రాజన్న, సంయుక్త కార్యదర్శి ధనలకోట కృష్ణవర్మ, గౌరవ సలహాదారులు బోందిడి పురుషోత్తంరావు, గట్టు శ్రీనివాస్, శెట్టిపల్లి కమలాకర్, నరేంధర్, కిరణ్, మారుతి, దర్శన్ గణేష్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన అమ్మవారి ఆలయం

ముధోల్, ప్రభాతవార్త :



బాసర సరస్వతి అమ్మవారి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. నూతన సంవత్సరం, ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారి దర్శనానికి తరలివచ్చారు. దింతో తెల్లవారుజాము నుంచే ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా, మహారాష్ట్ర నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి సన్నిధిలో తమ చిన్నారులకు అక్షరాభ్యాసాలు జరిపించారు.దీంతో ఆలయంలో కోలాహలం నెలకొంది.

## పురాతన మహాలక్ష్మి ఆలయ పునర్నిర్మాణానికి ఏర్పాట్లు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



మండలంలోని కనకాపూర్ గ్రామంలో అతి పురాతన శ్రీ మహాలక్ష్మి ఆలయ పునర్నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరుచేసింది. రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిలు ఈ నిధులు మంజూరుకు కృషిచేసినట్లు సర్పంచ్ నరేష్ తెలిపారు. కాగా ఆదివారం ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించిన పనులు ప్రారంభమయ్యాయి. ముందుగా అమ్మవారి విగ్రహాన్ని తాత్కాలికంగా ఏర్పాటుచేసిన ఆలయంలో భాజాభజంత్రీల మధ్య ప్రతిష్టాపన చేశారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్నో ఏళ్లుగా అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి నోచుకోకపోవడంతో భక్తులకు ఇబ్బందులు ఎదురయ్యాయి. వీడీసీ, పంచాయతీ పాలకవర్గ సభ్యులు విన్నపం మేరకు ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి నిధులు మంజూరుకు కృషిచేశారని సర్పంచ్ నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, మహిళలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతతత

ముధోల్, ప్రభాతవార్త :



ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతతత లభిస్తుందని కృష్ణ మహారాజ్ రాజుర్కర్ అన్నారు. తానూర్ మండలంలోని వడ్గాం గ్రామంలో గ్రామస్థుల ఆధ్వరన్యంలో గత వారం రోజులుగా కొనసాగుతున్న అఖండ హరినామసప్తహా ముగింపు వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. దైవభక్తితోనే మనసుకు ప్రశాంతత లభిస్తుందన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ప్రతీ ఒక్కరూ భక్తిమార్గంను ఎంచుకోవాలని పేర్కొన్నారు. దైవభక్తితో పాటు దృఢ సంకల్పంతోడైతే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు. అనంతరం ఉట్టికొట్టి భక్తులకు ప్రసాదం అందజేశారు. గ్రామస్థులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోస్లే మోహన్‌రావు పటేల్, వివిధ గ్రామాలకు చెందిన భజన మండలి సభ్యులు, గ్రామ పెద్దలు,మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తువుల అందజేత

ముధోల్, ప్రభాతవార్త :

ముధోల్ మంలడంలోని బోరేగామ్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బుబ్బ సంజీవ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆదివారం గ్రామానికి చెందిన సిద్దార్థ యూత్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులకు రూ.5 వేలు విలువైన నిత్యావసర వస్తువులను అందించి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మినారాయణ స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి కళ్యాణ మహోత్సవాలు ప్రారంభం

కాగజ్‌నగర్‌రూరల్,(ప్రభాతవార్త :







కాగజ్‌నగర్ పట్టణంలోని సర్‌సిల్క్ శ్రీ లక్ష్మినారాయణ స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి కళ్యాణ మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. స్వస్తశ్రీ శుభకృత్ నామ సం॥పుష్యశు॥దశమి ఆదివారం నుండి ద్వాదశి మంగళవారం వరకు శ్రీ ముక్కోటి ఏకాదశి మహోత్సవములు జరగనున్నాయి. మొదటి రోజు ఆదివారం రోజున ఉదయం ధ్వజారోహణము, కలశ స్థాపన, సాయంత్రం సామూహిక కుంకుమ పూజా సహిత పుష్పాభిషేకము, తులసీదళ పూజ, హారతి, శేషవాహనముపై స్వామి వారి ఊరేగింపు అనంతరం ఊయల సేవ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ ముక్కోటి ఏకాదశి మహోత్సవముల సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. స్వాగత ద్వారాలను ఏర్పాటు చేయడంతో పాటు దేవాయలానికి మిరుమిట్లు గొలిపే విద్యుత్ దీపాలతో అలంకరించారు. అదే విధంగా దేవాలయాల ప్రాంగణంలో షామియానాలు ఏర్పాటు చేశారు. శ్రీ లక్ష్మినారాయణ స్వామిని ప్రత్యేక పూలతో అలంకరించారు. శ్రీ లక్ష్మినారాయణ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు పూజాల మహేశ్వర శాస్త్రి బృందంచే పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో దేవాలయ కమిటి అధ్యక్షులు కట్టా ప్రసాద్‌రావు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన కార్యదర్శి డివివి సత్యనారాయణ, కోశాధికారి దొమ్మేటి రాంబాబు,కమిటి సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ఆలయంలో ప్రత్యేక పూజలు

ఆసిఫాబాద్‌రూరల్,(ప్రభాతవార్త :

నూతన సంవత్సరం పురస్కరించుకొని ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే ఆత్రం సక్కు పాల్గొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ ఆంజనేయ స్వామి ఆలయంలో అర్చకుడు శిరీష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశా రు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ నూత˘న సంవత్సరంలో జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని దేవున్ని వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని దేవున్ని వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అరిగెల నాగేశ్వర్‌రావు, ఎంపిపి మల్లికార్జున్, టిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు వెంకన్న రమేష్, శంకర్,గోపాల్,సాయిని రాజశేఖర్,తదితరులు ఉన్నారు.



# కడుపునొప్పి భరించలేక పురుగులమందు తాగి బాలిక ఆత్మహత్య

చింతలమానేపల్లి,(ప్రభాతవార్త :

చింతలమానేపల్లి మండలం బాబాసాగర్ గ్రామానికి చెందిన సత్పుతే సువర్ణ (16) అనే బాలిక కడుపునొప్పి భరించలేక పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆదివారం ఉదయం మృతిచెందింది. ఏఎస్ఐ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం... సువర్ణ అనే బాలిక గత కొన్నేళ్ల నుండి కడుపునొప్పితో బాధపడుతుండగా పలు ఆసుపత్రుల్లో చికిత్స తీసుకున్నప్పటికి తగ్గలేదు. దీంతో విరక్తి చెందిన బాలికల శుక్రవారం ఇంట్లో ఉన్న పురుగుల మందు సేవించి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. వెంటనే గమనించిన కుటుంబీకులు చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో పరిస్థితి విషమించి ఆదివారం తెల్లవారుజామున మృతిచెందినట్లు ఏఎస్ఐ తెలిపారు. మృతిరాలి తండ్రి మోనాజీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.



# బాధిత కుటుంబానికి పరామర్శ

కౌడకండ్ల, జనవరి01 (ప్రభాతవార్త :

మండలంలోని రామవరం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ వార్డుసభ్యులు ఎదేల్లి రవి తండ్రి యాదగిరి శనివారం తిరుమలగిరిలో రోడ్డుప్రమాదంలో మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు సిండె రామోజీ వారి నివాసానికి వెళ్లి భౌతికకాయం సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మందుల శిరీష్, మల్లేశ్, ఎఫ్ఎస్ సీఎస్ వైస్‌చైర్మన్ మేటి సోమరాములు, గ్రామపార్టీ అధ్యక్షులు ఎండి. యాకూబ్, వార్డుసభ్యులు పి.కుమార్, ఎ.ఆశయ్య, నాయకులు సురేష్, నరసింహస్వామి, నవీన్, సందీప్, సురేష్, శ్రీను, రణధీర్, బొమ్మగాని శ్రీను పాల్గొన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త

# కలెక్టర్‌ను కలిసిన జడ్పీ చైర్మన్,ఎమ్మెల్యే

ఆసిఫాబాద్‌రూరల్,(ప్రభాతవార్త :

నూతన సంవత్సరం పురస్కరించుకొని జడ్పీ చైర్మన్ కోవలక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కులు వేరువేరుగా జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్‌ను కలిశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వీరు కలెక్టర్‌ని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జడ్పిటిసి కోవ అరుణ, నాగేశ్వర్‌రావు, సింగిల్ విండో చైర్మన్ మహమ్మద్ బిన్ అలీ,బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ హైమద్, నియన్ అహ్మద్, రియాజ్ అహ్మద్, తాజిద్, నిసార్, ఇర్ఫాన్, అమర్,ఇమ్రాన్,గోపాల్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

బచ్చన్నపేట, జనవరి01 (ప్రభాతవార్త :

కోటి ఆశలు, కొంగొత్త ఆశయాలతో మండలం అంతటా ప్రజలు నూతన ఏడాదికి ఘనంగా స్వాగతం పలికారు. పాత ఏడాది మిగిల్చిన జ్ఞాపకాలతో సరికొత్త లక్ష్యాలతో కొత్తసంవత్సరంలోకి అడుగుపెట్టారు. చిన్నాపెద్దా అని తేడాలేకుండా ప్రజలంతా సంబరాల్లో మునిగిపోయారు. కొత్త ఏడాది అందరికి శుభాలు కలగాలని ఆకాంక్షించారు. మండలకేంద్రం మొదలు పట్టణాలు, పల్లెల్లో యువత కేరింతలు కొట్టారు. 2022కు వీడ్కోలు పలికి 2023కి వెల్‌కమ్ చెబుతూ ఆనంద డోలికల్లో తేలిపోయారు. ఈసందర్భంగా కేక్ కట్‌చేసి ఆటపాటలతో ఉత్సాహంగా నూతన సంత్సర వేడుకలను గడిపారు. మరోవైపు అర్ధరాత్రి నుంచే మహిళలు ఇళ్లముందు వాకిళ్లను రంగురంగుల ముగ్గులతో అందంగా తీర్చిదిద్దారు. మండలకేంద్రంలోని క్వారి పెంతోకోస్తు చర్చిలో పాస్టర్ సత్యప్రభు ఆధ్వర్యంలో ఎస్ఐ సృజన్ కుమార్ నూతనసంవత్సరం కేక్ కట్‌చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గోపాల్‌నగర్‌సర్పంచ్ మధుప్రసాద్, ఏఎస్ఐ కెవిడీఎల్ఎన్. మూర్తినత, రామదాసు, పర్వతం ఐలయ్య, సుగుణాకర్, రవి, పాల్గొన్నారు.

# కన్నుల పండువగా నూతనసంవత్సర వేడుకలు

జఫర్‌గఢ్, జనవరి01 (ప్రభాతవార్త :

మండలకేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కళ్యాణ మండపంలో నూతన సంవత్సర వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఈసందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు పెద్దఎత్తున వైశ్యసంఘంకు చేరుకుని మొదటగా వారి కులదైవమైన వాసవిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరికి నూతన సంవత్సరంలో మంచి జరగాలని ప్రార్థించారు. అనంతరం పిల్లలు, పెద్దలు ఆటపాటలతో సందడి చేశారు. అనంతరం కేక్ కట్‌చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో గందె సోమన్న, గందె సీతారాములు, అంచూరి యుగేందర్, ఇమ్మడి అశోక్, బోనగిరి శ్రవణ్‌కుమార్, దాంశెట్టి రామయ్య, పాలకుర్తి రాజన్న, దొడ్డ రమేష్, దంశెట్టి సోమేశ్వర్, గందె మురళి, హరిశంకర్, దొడ్డ రాజ్‌కుమార్, మణి, శివ, అంచూరి కమల పాల్గొన్నారు.

# పోచన్నపేటలో పూర్వ విద్యార్థుల క్యాలెండర్ ఆవిష్కరణ

బచ్చన్నపేట, జనవరి01 (ప్రభాతవార్త :

పోచన్నపేట జిల్లాపరిషత్ సెకండరీ పాఠశాల 2002-03 పూర్వ విద్యార్థులు 10వ తరగతి బ్యాచ్ ఆధ్వర్యంలో ఆదివారం పోచన్నపేటలోని జిల్లాపరిషత్ పాఠశాల ఆవరణలోని తెలంగాణ తల్లి విగ్రహం ముందు నూతన సంవత్సర క్యాలెండర్‌ను పాఠశాల హెచ్‌ఎం మూర్తి చేతులమీదుగా విడుదల చేయడం జరిగింది. అనంతరం హెచ్‌ఎం మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగి చదువుతున్న స్కూల్‌కు తోడ్పాటు అందించాలని, విద్యార్థి ఎదుగుదలే ఉపాధ్యాయునికి ఆనందం కలిగిస్తుందని, క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన విద్యార్థులను ఆయన అభినందించారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

*బచ్చన్నపేట, జనవరి1 ప్రభాతవార్త :*

కోటి ఆశలు, కొంగొత్త ఆశయాలతో మండలం అంతటా ప్రజలు నూతన ఏడాదికి ఘనంగా స్వాగతం పలికారు. పాత ఏడాది మిగిల్చిన జ్ఞాపకాలతో సరికొత్త లక్ష్యాలతో కొత్తసంవత్సరంలోకి అడుగుపెట్టారు. చిన్నాపెద్దా అని తేడాలేకుండా ప్రజలంతా సంబరాల్లో మునిగిపోయారు. కొత్త ఏడాది అందరికి శుభాలు కలగాలని ఆకాంక్షించారు. మండలకేంద్రం మొదలు పట్టణాలు, పల్లెల్లో యువత కేరింతలు కొట్టారు. 2022కు వీడ్కోలు పలికి 2023కి వెల్‌కమ్ చెబుతూ ఆనంద డోలికల్లో తేలిపోయారు. ఈసందర్భంగా కేక్ కట్‌చేసి ఆటపాటలతో ఉత్సాహంగా నూతన సంత్సర వేడుకలను గడిపారు. మరోవైపు అర్ధరాత్రి నుంచే మహిళలు ఇళ్లముందు వాకిళ్లను రంగురంగుల ముగ్గులతో అందంగా తీర్చిదిద్దారు. మండలకేంద్రంలోని కల్వరి పెంతోకొస్తు చర్చిలో పాస్టర్ సత్యప్రభు ఆధ్వర్యంలో ఎస్ఐ సృజన్‌కుమార్ నూతనసంవత్సరం కేక్ కట్‌చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గోపాల్‌నగర్‌సర్పంచ్ మధుప్రసాద్, ఏఎస్ఐ కెవిడీఎల్ఎన్. మూరినత, రామదాసు, పర్వతం ఐలయ్య, సుగుణాకర్, రవి, వెంకట్ పాల్గొన్నారు.

## కన్నుల పండువగా నూతనసంవత్సర వేడుకలు

*జఫర్‌గడ్, జనవరి1 ప్రభాతవార్త :*

మండలకేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కళ్యాణ



మండపంలో నూతన సంవత్సర వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఈసందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు పెద్దఎత్తున వైశ్యసంఘంకు చేరుకుని మొదటగా వారి కులదైవమైన వాసవిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరికి నూతన సంవత్సరంలో మంచి జరగాలని ప్రార్థించారు. అనంతరం పిల్లలు, పెద్దలు ఆటపాటలతో సందడి చేశారు. అనంతరం కేక్ కట్‌చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో గందె సోమన్న, గందె సీతారాములు, అంచూరి యుగేందర్, ఇమ్మడి అశోక్, బోనగిరి శ్రవణ్‌కుమార్, దాంశెట్టి రామయ్య, పాలకుర్తి రాజన్న, దొడ్డ రమేష్, దంశెట్టి సోమేశ్వర్, గందె మురళి, హరిశంకర్, దొడ్డ రాజ్‌కుమార్, మణి, శివ, అంచూరి కమల పాల్గొన్నారు.

## పోచన్నపేటలో పూర్వ విద్యార్థుల క్యాలెండర్ ఆవిష్కరణ

*బచ్చన్నపేట, జనవరి1 ప్రభాతవార్త :*

పోచన్నపేట జిల్లాపరిషత్ సెకండరీ పాఠశాల 2002-03 పూర్వ విద్యార్థలు 10వ తరగతి బ్యాచ్ ఆధ్వర్యంలో ఆదివారం పోచన్నపేటలోని జిల్లాపరిషత్ పాఠశాల ఆవరణలోని తెలంగాణ తల్లి విగ్రహం ముందు నూతన సంవత్సర క్యాలెండర్‌ను పాఠశాల హెచ్ఎం మూర్తి చేతులమీదుగా విడుదల చేయడం జరిగింది. అనంతరం హెచ్ఎం మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగి చదువుఉన్న స్కూల్‌కు తోడ్పాటు అందించాలని, విద్యార్థి ఎదుగుదలే ఉపాధ్యాయునికి ఆనందం కలిగిస్తుందని, క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో కార్తిక్, శర్మ, కేమిడి కనకరాజు, శివకుమార్, వెంకటేశ్, పర్శరాములు, నర్సింహులు, షఫీ, ప్రశాంత్, రాజిరెడ్డి, జయపాల్‌రెడ్డి, జూల అనిల్ పాల్గొన్నారు.



## ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

*జనగామ టౌన్,జనవరి1 ప్రభాతవార్త :*

ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం అని జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య అన్నారు. జనగామ పట్టణంలోని 13వ వార్డుకు చెందిన గంధమల్ల శ్రీకాంత్ ప్రైవేటు ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న తరుణంలో ప్రమాదం జరిగి అనారోగ్యానికి గురై శస్త్ర చికిత్స చేయాల్సిన తరుణంలో ఆర్థిక ఇబ్బందులు ఉండగా స్థానిక నాయకుడు పానుగంటి ప్రవీణ్‌కుమార్ ద్వారాజనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే సీఎం కేసీఆర్‌కు పరిస్థితి తెలిపి ఒకలక్ష రూపాయలు ఎల్ఓసీ అందచేశారు. ఈసందర్భంగా ఆదివారం జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయయ చేతుల మీదుగా అందచేశారు. అనంతరం పోకల జమున లింగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనేది ప్రభుత్వ లక్ష్యం అని, అందుకోసం అనారోగ్యం బారిన పడినవారికి వైద్య చికిత్స నిమిత్తం సిఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీలను సీఎం కేసీఆర్ అందచేస్తున్నారన్నారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు దేశంలో అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. ఈసందర్భంగా శ్రీకాంత్ కుటుంబ సభ్యులు సీఎం కేసీఆర్, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, పానుగంటి ప్రవీణ్‌లకు కృతజ్ఞతలు తెలియచేశారు.



## జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, సిబ్బంది

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్యకు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాను అన్ని పారామీటర్లు రాష్ట్రంలోనే ముందువరుసలో ఉంచేందుకు ప్రణాళికాబద్దంగా మరింత ఉత్సాహంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే విద్య, వైద్యం, ఆరోగ్యం వివిధ సంక్షేమ పథకాల అమలులో అధికారులు క్షేత్రస్థాయిలో బాగా పనిచేస్తున్నారని తెలిపారు. జిల్లా ప్రజలకు అధికారులకు సిబ్బందికి ఆయన ఆంగ్లనూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం అధికారులు, సిబ్బంది అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌ను కలిసి స్వీట్స్, పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, సీపీవో ఇస్మాయిల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మహేందర్, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ డాక్టర్ వెంకన్న, డీసీఎస్‌వో రోజారాణి, ఇండస్ట్రీ అధికారి కె.రమేష్, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, డీఎం సంధ్యారాణి, జిల్లా మైనింగ్ అధికారి రామాచారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మన్సూరి, జిల్లాలోని అధికారులు, ఎంపీడీఓలు, సిబ్బంది పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలతో క్యాలెండర్ ఆవిష్కరణ

*బచ్చన్నపేట, జనవరి1 ప్రభాతవార్త :*

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప రూపొందించిన కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల చిత్రాలతో కూడిన క్యాలెండర్‌ను మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు సద్దిసోమిరెడ్డి అధ్యక్షతన మండలకేంద్రంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా మండల అధ్యక్షులు సద్దిసోమిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన పథకాలతో కూడిన క్యాలెండర్‌ను మండలంలోని 26గ్రామాలలో ప్రతి బూత్ ప్రతి గడపకు చేరవేయాలని కార్యకర్తలను కోరారు. ఈ క్యాలెండర్‌లోని సమాచారాన్ని ప్రజలందరికి చేరవేసే విధంగా ముందస్తుగా ముందుకు వెళ్లాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, బచ్చన్నపేట మండల ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సీనియర్‌నాయకులు చంద్రమౌళి, జూకంటి గణేష్, నరేందర్‌రెడ్డి, పోతుల వెంకటేశ్, జలేందర్, రాంబాబు, కిషన్, ప్రవీన్‌కుమార్, రామచంద్రం, రాజు పాల్గొన్నారు.



## పాలకుర్తిలో నూతన సంవత్సర సంబరాలు

*పాలకుర్తి, జనవరి1 ప్రభాతవార్త :*

మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో ఆదివారం కేయూ జేఏసీ వైస్‌చైర్మన్, బీఆర్ఎస్ యువజన నాయకుడు డాక్టర్ మేడారపు సుధాకర్ ఆధ్వర్యంలో యువజన సోషల్ మీడియా, విద్యార్థి బీఆర్ఎస్ నాయకులతో కలిసి కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పాలకుర్తిని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్న మంత్రి దయాకర్‌రావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసుకుంటూ గత సంవత్సర జ్ఞాపకాలను, నెమరవేసుకుంటు నూతన సంవత్సరంలో మంత్రి దయాకర్‌రావును ఆదర్శంగా తీసుకుని సేవా కార్యక్రమాలలో ప్రజలకు చేరువగా ఉండాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ మెంబర్ మదారన మండలపార్టీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌కుమార్, అశోక్, కృష్ణ, వి.భాస్కర్, కిరణ్, నవీన్, సాగర్, సాయితేజ, జగదీష్, కళ్యాణ్, దిలీప్, కుమారస్వామి, అనిల్, సురేష్, సాఇవికాష్ పాల్గొన్నారు.



## క్రికెట్ క్రీడలు ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్

*స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి1 ప్రభాతవార్త :*

స్టేషన్‌ఘన్‌పూర్ మండలం నమిలిగొండ గ్రామ శివారున కడియం ఫౌండేషన్ సౌజన్యంతో కడియం యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లా మెగా క్రికెట్ పోటీలను ఆదివారం వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ గొడిశాల రవీందర్ టాస్‌వేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ క్రీడలకు పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఒక మంచి ఉద్దేశంతో కడియం ఫౌండేషన్‌వారు ఈ క్రీడా పోటీలకు సహాయ సహకారాలు అందించడం గొప్ప విషయమన్నారు. క్రీడల వల్ల క్రీడాకారులకు మానసిక ఉల్లాసంతోపాటు వారి మధ్య స్నేహాభావం ఏర్పడుతుందనానరు. గెలుపు ఓటములు సహజమని, క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఆడాలని ఆయన కోరారు. అదేవిధంగా క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా క్రీడలు నిర్వహిస్తున్న కడియం యువసేన సభ్యులను ఈసందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో కడియం యువసేన అధ్యక్షులు ఎలమకంటి నాగరాజు, జిల్లా నాయకులు పల్లెరవీందర్, రాజేష్‌నాయక్, హఫీజ్, యువసేన సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా యంపి కవిత జన్మదిన వేడుకలు

### బారిగా తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు

ప్రభాతవార్తప్రతినిధి మహబూబాబాద్

మహబూబాబాద్ పార్లమెంటు సభ్యురాలు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాలోత్‌కవిత జన్మదిన వేడుకలు జిల్లాకేంద్రంలోని యంపి క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు. పార్లమెంటు పరిధిలోని మహబూబాబాద్ ఇల్లందు పినపాక భద్రాచలం నర్సంపేట నియోజకవర్గాల నుండి పార్టీకార్యకర్తలు అబిమానులు బారిగా తరలివచ్చి తమ అబిమాన నాయకురాలుకు బుకేలు ఇచ్చి శాలువాలతో సత్కరించారు. ఉదయం 9గంలనుండి ప్రారంభమైన వేడుకలు సాయంత్రంవరకు సాగినది. డోర్నకల్ నుండి ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తోపాటు యంపిపి లు జడ్‌పిచైర్మన్లు మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నవీన్‌రావు, కేసముద్రం మాజీమార్కెట్ కమిటి చైర్మన్ పర్కాల్శ్రీనివాసరెడి, కెవిఎస్‌ఎన్‌రెడ్డి ముత్యం వెంకన్న, ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం మండలనాయకులు ప్రవీణ్, భూతం వెంకన్న, జడ్‌పి కోఆప్షన్ సభ్యులు పాష, మహబూబాబాద్ మార్కెట్‌కమిటి మాజీ వైస్ చైర్మన్ వెంకన్నలు కవితకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శబరి మలయాత్రకు వెళ్లడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న 21మంది స్వాములకు యంపి తన జన్మదిన సందర్భంగా అస్వాములకు ఆర్థిక సహాయం అందజేసింది. యంపి జన్మదిన వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలో బారి ప్రదర్శనతో గజమాలతో సత్కరించి క్యాంపు కార్యాలయం వరకు అబిబాదం చేస్తూ వచ్చారు. తన జన్మదిన వేడుకల సందర్భంగా వచ్చి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి యంపి కవిత కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రజాసేవలో ముందుకు సాగడం అభినందనీయం

గార్ల, జనవరి1 ప్రభాతవార్త:

సమాజ ంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆర్థిక సహకారం చేయడమే కాక ప్రజలకు పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేస్తున్న పంచాయితీ పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించి జస్ట్ ఫర్ లీవ్ సొసైటి సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు అందించడం అభినందనీయమని మేజర్ పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఎస్సై బాణోత్ వెంకన్న అన్నారు. జస్ట్‌ఫర్ లీవ్ సంస్థ 7వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక పంచాయితీ కార్యాలయ ఆవరణంలో సంస్థ నిర్వాహకులు గండి సీతారాములు గీత దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పంపిణి కార్యక్రమంలో వారితో కలిసి మేజర్‌పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణి చేశారు. తొలుత సంస్థ వార్షికోత్సవం కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు సామాజిక సేవలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సూచించారు. పంచాయితీలో పనిచేస్తున్న సీనియర్ కార్మికులను శాలువాలతో సన్మానించి సేవలకు గుర్తింపు ఇచ్చి ప్రోత్సహించారు. భవిష్యత్‌లో సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని సేవాకార్యక్రమాలతో దిగ్విజయంగా ముందుకు సాగి ప్రజల హృదయాల్లో నిలవాలని సూచించారు. అనంతరం కార్మికులకు అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు గండి సీతారాములు గీత దంపతులు, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, వైస్‌చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ప్రధానకార్యదర్శి, రైతుబంధు సమితి కోఆర్డినేటర్ పానుగంటి రాధాకృష్ణ, ఉపసర్పంచ్ కందునూరి ఉమామహేశ్వరావు, సిపిఎం మండల కన్వినర్ కందునూరి శ్రీనివాస్, పంచాయితీ సిబ్బంది కిషోర్, సిబ్బంది, తదితరులున్నారు.



## మృతిచెందిన రైతుకుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి

గార్ల, జనవరి1 ప్రభాతవార్త:

అప్పులుతెచ్చి పెట్టుబడిగా పెట్టి పండించిన పంట సక్రమంగా చేతకందక అప్పులు తీరవని ఆత్మహత్యకు పాల్పడిన మండల పరిధి నగరం గ్రామానికి చెందిన గిరిజన రైతు సిద్ధబోయిన సత్యనారాయణ కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని కాంగ్రేస్ పార్టి ఇల్లందు నియోజకవర్గ నాయకులు చీమల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల పార్టి ఆధ్వర్యంలో మృతుడి కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఇంటి పెద్దదిక్కుకాస్త దూరం కావడం విచారకరమని, కాంగ్రేస్ పార్టి నుండి అందించే భీమాను కుటుంబానికి అందేలా కృషి చేస్తామని, కాంగ్రేస్ పార్టి ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని, కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఈకార్యక్రమంలో ఇల్లందు, గార్లమండలాల అధ్యక్షులు పులిసైదులు, ధనియాకుల రామారావు, నాయకులు సామ్రాట్, నగేష్, శ్రీను, ఎర్రయ్య, సమ్మయ్య, మంగయ్య, లక్ష్మయ్య, నర్సయ్య, రమేష్, పాపారావు, తదితరులున్నారు.



## భక్తిశ్రద్ధలతో 108పర్యాయములు హన్‌మాన్ చాలీసా

గార్ల, జనవరి1 ప్రభాతవార్త:

జిల్లాలోనే చారిత్రకంగా ప్రసిద్దిగాంచిన మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో ఆదివారం 108 పర్యాయములు హన్‌మాన్ చాలీసాను భక్తులు భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ధనుర్మాసవ్రత మహోత్స వాలను పురస్కరిం చుకొని ఆలయంలో వంశపారంపర్య అర్చకులు కాండూరి లక్ష్మీనారాయణ వారిలు నూతన సంవత్సరం సందర్భంగా శ్రీలక్ష్మీనారాయణ స్వామి, అమ్మవారలకు అభిషేకాలు జరిపించి, నూతన పట్టువస్త్రాలు, పూలమాలలతో వైభవంగా అలంకరించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనగా గోదాదేవి అమ్మవారికి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వేమిశెట్టి శ్రీనివాస్ కవిత దంపతులు, జక్కుల పాండురంగారావు పూజలో పాల్గొని భక్తజన మండలి, భక్తులు 108సార్లు హన్‌మాన్ చాలీసా పారాయణం భక్తిగా జరిపారు. ఈకార్యక్రమంలో వేమిశెట్టి శ్రీనివాస్ కవిత దంపతులు, అనుప్రియ, శ్రావణి, జక్కుల పాండురంగారావు, పబ్బిశెట్టి రంగారావు తరంగిణి దంపతులు, పుల్లఖండం కవిత, చందా రేవతి, పుల్లఖండం రాంబాబు కుమారి దంపతులు, పులిమాటి లక్ష్మి, కందునూరి అరుణ, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## సురేందర్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి1 ప్రభాతవార్త :

డివిజన్‌కేంద్రంలోని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతకుంట్ల నరేందర్‌రెడ్డి నివాసంలో ఆయన సోదరుడు మాజీ మార్కెట్ చైరమన్, మాజీ ఆర్‌టీసీ జోనల్ చైర్మన్ చింతకుంట్ల సురేందర్‌రెడ్డి ప్రథమ వర్ధంతి రెండురోజుల కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతకుంట్ల సురేందర్‌రెడ్డి చిత్ర పటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనం తరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మార పాక రవి, జిల్లా నాయకులు ఆకుల కుమార్, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



## మిత్రుడికి ఆర్థికసాయం అందించిన స్నేహితులు

జఫర్‌గడ్, జనవరి1 ప్రభాతవార్త :

మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ పాఠశాలలో కలిసి చదువుకున్న రామవరం గ్రామానికి చెందిన కేదారి సత్యనారాయణ 1997–98లో పదవ తరగతి చదువుకున్నాడు. కేదారి సత్యనారాయణ అనారోగ్యానికి గురికాగా తోటి సహచర మిత్రులు కలిసి రూ.25వేలు ఆర్థికసాయాన్ని ఆదివారం అందచేశారు. క్లాస్‌మెంట్స్ భవిష్యత్‌లో ఎవరికి ఆపద వచ్చినా ఎల్లవేళలా చేదోడు వాదోడుగా ఉండి భాగస్వాములై ఆపదలో ఉన్నవారికి అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.మదన్ మోహన్, మంచాల సంపత్, దిలీప్, భాస్కర్, కర్ణాకర్, రవి, రాజ్‌కుమార్, రాజు, యాకయ్య, నగేష్, వెంకటేశ్వర్లు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన చల్ల దంపతులు

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి1 ప్రభాతవార్త :

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని డివిజన్‌కేంద్రంలోని ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యను జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవితోపాటు స్టేషన్‌ఘన్‌పూర్ వైస్ ఎంపీపీ చల్ల సుధీర్‌రెడ్డి, తాటికొండ గ్రామ సర్పంచ్ చల్ల ఉమాసుధీర్‌రెడ్డి దంపతులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకేను అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా తాటికొండ గ్రామాభివృద్ధికి సహకరించాలనివారు ఎమ్మెల్యేను కోరారు.



# వైభవంగా లక్ష పుష్పార్చన








**కోరుట్ల, ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీఅయ్యప్పస్వామి, జ్ఞాన సరస్వతీ మాత దేవాలయంలో సామూహిక లక్ష పుష్పార్చన శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు పాలెపు రామశర్మ ఆధ్వర్యంలో ఆలయంలోని అయ్యప్ప స్వామి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలు చేపట్టారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య స్వామి ఉత్సవ మూర్తికి లక్ష పుష్పార్చనను ఘనంగా చేపట్టారు. ఈ మేరకు రంగు రంగు పూలతో ఆలయాన్ని అలంకరించారు. ఈ మేరకు కోరుట్ల ఆర్డీవో టి.వినోద్‌కుమార్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ వక్షాన ఘనంగా సన్మానించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత గౌరవాధ్యక్షుడు చిదురాల నారాయణ, అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్‌లతో పాటూ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## మంత్రి గంగులకు శుభాకాంక్షలు తెలిపిన జీవి రామకృష్ణ



**కరీంనగర్,భగత్‌నగర్,ప్రభాతవార్త:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మంత్రి గంగుల కమలాకర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు,సుడా చైర్మన్ జీవి రామకృష్ణ రావు ఒక ప్రకటనలో ఆదివారం పేర్కొన్నారు.ఆయన వెంట కార్పొరేటర్ రాజేందర్ రావు,ప్రముఖ వ్యాపారావేత్త దుర్గా ప్రసాద్ ఉన్నట్లు తెలిపారు.

# రాజ్‌భవన్‌లో సిరిసిల్ల పట్టు చీరల ప్రదర్శన

**- నేత కళాకారుడు హరిప్రసాద్ కళా నైపుణ్యానికి గవర్నర్ అభినందన**



**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:** రాజ్‌భవన్‌లో సిరిసిల్ల నేత కళాకారుడి అద్భుత కళా నైపుణ్యం చూసి రాష్ట్ర గవర్నర్ తమిళిసై అభినందనలు తెలిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆదివారం రాజ్‌భవన్‌లో సిరిసిల్ల నేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ నేసిన పట్టు చీరల ప్రదర్శన కార్యక్రమం జరిగింది. నేసిన ఉత్పత్తులతో హైదరాబాద్ రాజ్‌భవన్‌కు రావాల్సిందిగా హరిప్రసాద్‌కు రాజ్‌భవన్ నుంచి ఆహ్వానం అందింది. దీంతో తాను నేసిన పట్టు చీరలను తీసుకువెళ్లి ప్రదర్శించారు. పట్టు చీరలను చూసిన గవర్నర్ తమిళిసై సంతోషంగా ఉందని తెలిపారు. ప్రధానమంత్రి మోడి, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, అగ్గిపెట్టెలో ఇమిడే చీర, జి 20 లోగో, పట్టుచీరలను గవర్నర్‌కు హరిప్రసాద్ చూపించారు. అందంగా తీర్చిదిద్దిన ఉత్పత్తులను చూసి గవర్నర్ హరిప్రసాద్‌ను అభినందించారు.

## అయ్యప్ప స్వామి వారి పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొప్పుల ఈశ్వర్



**గొల్లపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వాకోడూర్ గ్రామంలో అయ్యప్ప స్వామి వారి పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొప్పుల ఈశ్వర్.తర్వాత అయ్యప్ప స్వామి విగ్రహానికి పూలువండ్లు,పంచామృతాలు అందించి,స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి అయ్యప్ప దీక్షవరుల పైన ప్రజలపైన స్వామివారి కరుణ కటాక్షం ఎల్లవేళలా ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు.

# కొండగట్టు అంజనేయ స్వామిని దర్శించుకున్న రవీందర్ సింగ్



**కరీంనగర్ భగత్‌నగర్,ప్రభాతవార్త:** రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులై పదవీ భాద్యతలు స్వీకరించిన అనంతరం,నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం కొండగట్టు అంజనేయ స్వామినీ దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకోవడం జరిగిందని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు.ఈ సందర్భంగా రవీందర్ సింగ్ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని దేవున్ని కోరినట్లు తెలిపారు.నూతన సంవత్సర కొత్త ఆలోచనలతో ప్రతి ఒక్కరి జీవితాలలో అంజనేయస్వామి వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.బీఆర్ఎస్ పార్టీ జాతీయ స్థాయిలో మంచి ఫలితాలు రావాలని ఈ దేశానికి కేసిఆర్ నాయకత్వం అవసరం ఉందని అన్నారు.కేసిఆర్ ద్వారానే దేశ రైతాంగం సగౌరవంగా ముందుకు పోవాలని కోరుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్,దండబోయిన రాము,కొత్తకొండ శ్రావణ్ పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి



**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు సమాజంలో ప్రేమ,ఆప్యాయతను పంచాలని,ఉత్తమంగా జీవితాన్ని గడపాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ అన్నారు.ఆదివారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్‌ను కలిసి,అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2022 సంవత్సరంలో చాలా నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయని,చాలా అభివృద్ధి జరిగిందని తెలిపారు.2023లో ప్రతి ఒక్కరు సమాజంలో కొత్త ఆలోచనలతో,అభివృద్ధికి సహకరించాలని కోరారు.నేడు కరీంనగర్ జిల్లా,ఇతర జిల్లాలకు ధీటుగా అభివృద్ధిలో ముందంజలో ఉందని,అందుకు ప్రతి ఒక్కరి సహకారమే అని చెప్పారు.ఏర్పరచుకున్న లక్ష్యాలను సాధించి ఉత్తమంగా ఉండాలని కోరారు.నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు మరింత రెట్టింపు ఉత్సాహంతో ముందుకు పయనించాలని,అభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు.అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు విద్యారంగ అభివృద్ధికై చాలా కృషి చేస్తున్నారని కలెక్టర్ అన్నారు.విద్యార్థులకు ఉత్తమంగా తీర్చిదిద్దడంలో ముందంజలో ఉండటం చాలా గొప్ప విషయమని,జిల్లాకే గర్వకారణమని కొనియాడారు.అన్ని రంగాల వారికి ప్రాధాన్యతనిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని తెలిపారు.అల్ఫోర్స్ విద్యా సంస్థలు,మరింత ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని అభినందనలు తెలిపారు.అనంతరం డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాను ప్రగతిపథంలో పయనింపచేస్తున్న కలెక్టర్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంలో ప్రధాన భూమిక పోషిస్తూ రాష్ట్ర స్థాయిలో ఖ్యాతిగడిస్తున్న కలెక్టర్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిల్లా ప్రజలకు ఎటువంటి లోటు లేకుండా పలు వసతులు కల్పిస్తూ క్రీడా రంగానికి ప్రోత్సాహం అందిస్తూ,ప్రత్యేకంగా ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తున్నారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో విద్య సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

# వరి నాట్లు షురూ.. వలస కూలీల జోరు

**- మండలానికి వచ్చిన వలస కూలీలు**

**- వరి నాట్లు వేయడానికి బీహారు, ఉత్తరప్రదేశ్ కూలీలు**

**- ఆసక్తి చూపుతున్న రైతులు**



**కోనరావుపేట,ప్రభాతవార్త:** వరి నాట్లు ప్రారంభం కావడంతోనే వలస కూలీల జోరు పెరిగింది. మహిళ కూలీల కొరత తీవ్రంగా ఉండడంతో వలస కూలీలతో వరి నాట్లు వేసేందుకు రైతులు మొగ్గుచూపుతున్నారు. తక్కువ సమయంలో పనులు పూర్తి చేయడంతో పాటు టైం,కూలీ తక్కువగా ఉండడంతో రైతులు వలస కూలీలతో వరి నాట్లు వేయిస్తున్నారు. కోనరావుపేట మండలంలో వారం రోజులుగా వరి నాట్లు ప్రారంభం కావడంతో బీహార్,ఉత్తర ప్రదేశ్‌కు చెందిన కూలీలు వరి నాట్లు వేస్తున్నారు.పొలంలో నాట్లు వేసేందుకు రైతుతో ఒప్పందం చేసుకొని గుత్తకు నాట్లు వేస్తున్నారు. యాసంగి సీజన్ ప్రారంభం కావడంతోనే మండలానికి వచ్చిన వలస కూలీలు పరిచయం ఉన్న రైతులతో చుట్టూ పక్కల ఉన్న రైతులకు వరి నాటు వేస్తున్నారు. మండలంలోని యాసంగిలో అధికంగా సాగు చేసే గ్రామాల్లో ఎక్కువగా వలస కూలీలతోనే రైతులు నాట్లు వేయిస్తున్నారు. వట్టిమల్ల, గొల్లపల్లి, గిరిజన తండాలు, నిమ్మపల్లి, బావుసాయిపేట, కొండాపూర్,వెంకట్రావుపేట,నిజామాబాద్, మామిడిపల్లి, కనగర్తి, ధర్మారం గ్రామాల్లో అధికంగా వరి పంటలు సాగు చేస్తారు. దీంతో వరి నాట్లు వేసేందుకు మహిళ కూలీల కొరత తీవ్రంగా ఉండడంతో, వలస కూలీలను తెప్పించుకొని రైతులు పనులు చేయిస్తున్నారు. వలస వచ్చిన కూలీలు వరి నాట్లు వేసేందుకు ఒక బ్యాచ్‌లో 15 నుంచి 20 మంది వరకు ఉంటారు. ఎకరాకు నాట్లు వేసేందుకు రూ.3 వేల నుంచి రూ.4 వేలు కూలీలు తీసుకుంటున్నారు. ఎకరాకు మహిళ కూలీలతో వరి నాట్లు వేసేందుకు దాదాపుగా 10 నుంచి 12 మంది వేసే వరి నాట్లు, వలస మగ కూలీలు ఐదుగురు నాట్లు వేస్తున్నారు. వీరు ప్రతి రోజు 5 ఎకరాల వరకు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం వరకు వేసి వెళ్లిపోతున్నారు. దీంతో తక్కువ సమయంలో వెంటనే వరి నాట్లు పూర్తి కావడంతో రైతుకు సమయం కలిసి వస్తుంది. ఖరీఫ్,యాసంగి సీజన్‌లలో మహిళ కూలీలు కొరత ఉండడంతో ఈ వలస కూలీలను నమ్ముకొని వరి పంటను సాగు చేస్తున్నారు. ఏదిఏమైనా రైతులు మాత్రం వలస కూలీలను నమ్ముకొని పంటల సాగు చేస్తున్నారు.